కర్నూలు । నంద్యాల
వార్త
19 ఏప్రిల్ , 2025 శనివారం పేజీలు 4

## రాత్రివేళల్లో అవసరమైతే తప్ప రోడ్లపై తిరగవద్దు : జిల్లా ఎస్పి



**నంద్యాల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త ప్రతినిధి**

నేరనివారణ, శాంతిభద్రతలపరిరక్షణ లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్‌రాణాసింగ్ రాష్ట్ర డిజిపి ఆదేశాలతో విజిబల్ పోలీసింగ్‌ను మరింత బలపేతం చేసేందుకు గురువారం రాత్రి అన్ని ముఖ్యమైన కూడళ్లలో విజిబుల్ పోలీసింగ్‌ను నిర్వహించారు. రాత్రి గస్తీ విధుల్లో భాగంగా పోలీసలు నిర్వహిస్తున్న పనితీరు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమరవాణాను అరికట్టేందుకు కృషి చేయాలని, నైట్‌బీట్ సిబ్బందికి, చెకింగ్ అధికారులకు సూచనలు సలహాలు అందించారు. రాత్రి గస్తీలో సిబ ్బంది వారి స్టేషన్ పరిధిలోని నేరచరిత్ర గల వారిపై, అనుమానితుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. పోలీసు అధికారులు స్టేషన్ పరిధిలోని నేరచరిత్ర గల వారిపై అనుమానితుల వివరాలు వారి అడ్రస్, ఫోననెంబరుతో సహ బీట్ బుక్‌లలో పొందుపరచాలని తెలియజేశారు. నైట్‌బీట్ సిబ్బంది ప్రతి ఒక్కరు తప్పనిసరిగా టార్చిలైటు, లాఠీని కలిగి ఉండాలని సూచించారు. ప్రజల కోసం నంద్యాల పోలీసులు ఉన్నారనే భద్రత భావాన్ని ప్రజల్లో పెంపొందిచేందుకు కృషి చేయాలని, రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు, గొడవలు జరుగకుండ చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో అనవసరంగా తిరిగే వారిపై ప్రత్యేక దృష్టిసారించి వారి వేలిముద్రలు తనిఖీ చేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రివేళల్లో తిరిగే అనుమానాస్పద వ్యక్తులను విచారిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. పట్టణ, గ్రామశివారు ప్రాంతాల్లో గస్తీ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండ నివారించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. విశ్రాంతి లేకుండ డ్రైవర్లు వాహనాలు నడుపుతుండటంతో నిద్రమత్తులో అధిక ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. తెల్లవారుఝామున 3గంటల నుంచి 5గంటలవరకు జిల్లా సరిహద్దుల నుంచి జిల్లాలోకి ప్రవేశించే హెవీ వెహికల్ డ్రైవర్లకు స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. జిల్లాలోని రద్దీ, ప్రధాన, ముఖ్యమైన, సమస్యాత్మకనేరాలు జరిగే ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలని జిల్లా ఎస్పి ఆదేశించారు.

## పిడుగుపడి పశుగ్రాసం దగ్ధం..!

- పూర్తిగా కాలిపోయిన గడ్డివాము, మినుము, పొట్టు, సొప్ప...
- రూ.2 లక్షలు దాకా ఆస్తి నష్టం



**గడివేముల, ఏప్రిల్18, ప్రభాతవార్త;**

గడివేముల మండలంలోని బూజునూరు బాట నుంచి జిందాల్‌కు వెళ్లే రహదారిలో శుక్రవారం సాయంత్రం పిడుగు పడడంతో పశుగ్రాసం పూర్తిగా కాలిపోయింది. ఇందులో గడ్డివాము, సొప్ప, మినుము పొట్టు ఖాళి బూడిదయ్యింది. బూజునూరు గ్రామానికి చెందిన అల్లిబాషకు సంబంధించిన కల్లంలో వేసిన వరిగడ్డివాము, మినుము పొట్టు, సొప్ప దాదాపు రూ.2 లక్షలు దాకా ఉంటుందని, పిడుగు పడడంతో ఒక్కసారిగా కాలి బూడిదయ్యిందని వాపోయాడు. వెంటనే నంద్యాల ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగా ఫైర్ సిబ్బంది వచ్చి ఫైర్ ఇంజన్, జేసీబీ సాయంతో మంటలను ఆర్పివేసే ప్రయత్నం చేశారు. అప్పటికే పశుగ్రాసం పూర్తిగా కాలిపోయింది. పశువుల కోసం నిల్వ చేసుకున్న గ్రాసం కాలిపోవడం బాధాకరని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. నష్టపోయిన బాధితా రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు గ్రీన్ కో..!

**కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిపవర్ ప్రాజెక్టుల పరిశీలన..**





**కర్నూలు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**

ప్రపంచస్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టు గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ అని కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ, రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. శుక్రవారం ఓర్వకల్లు మండలం గని సమీపం లో ఉన్న సోలార్ పార్క్, గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్, విండ్ పవర్ ప్రాజెక్ట్ లను హెలికాప్టర్ ద్వారా మంత్రి పరిశీలించిన అనంతరం అప్పర్ ఇన్ టేక్ పాయింట్ రిజర్వాయర్ నుండి నీటిని పైపు ల ద్వారా టర్బైన్ ల వరకు సరఫరా చేసే విధానాన్ని పరిశీలించారు.. ఈ సందర్భంగా మంత్రి గ్రీన్‌కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్ యొక్క వేగవంతమైన పురోగతిని ప్రశంసించారు. ప్రపంచంలోనే మొట్టమొదటి మరియు అతిపెద్ద రకమైన ప్రాజెక్ట్ గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ మన దేశంలో ఉండడం గర్వకారణం అన్నారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంలో భారతదేశం యొక్క గ్రీన్ ఎనర్జీ సామర్థ్యానికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ అన్నారు.. ఈ మార్గదర్శక ప్రయత్నాన్ని సాధ్యం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను అన్నారు. గ్రీన్ కో సంస్థ ఎండి చలమలశెట్టి అనిల్ కుమార్ మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత, ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని పెంచుతుందని, అనుబంధ పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని అదే విధంగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని తెలిపారు.. స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తి, నిల్వ మరియు డిమాండ్‌పై సరఫరా కోసం రూపొందించబడిన ఈ ప్రాజెక్ట్ భారతదేశ ఇంధన భద్రతను పెంచడంలో మరియు పర్యావరణ అనుకూల వనరులకు పరివర్తనను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.. కార్యక్రమంలో గ్రీన్ కో సంస్థ ఎండి చలమలశెట్టి అనిల్ కుమార్, కర్నూలు బిజెపి జిల్లా ఇన్చార్జి అంకాల రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం.. మామిడి రైతుకు అపార నష్టం

**బనగానపల్లె, ఏప్రిల్18, ప్రభాతవార్త:**

శుక్రవారం మధ్యాహ్న సమయంలో కురిసిన అకాల వర్షం రైతును నిలువునా ముంచివేసింది. మధ్యాహ్న సమయంలో ప్రచండమైన గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈ వర్షానికి మండల పరిధిలోని చిన్నరాజుపాలెం తండాలో పితావత్ మద్దిలేటి నాయక్ గత పదహైదు సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్న మామిడి చెట్లు నేలకొరిగాయి. మద్దిలేటి నాయక్ 2.66ఎకరాల్లో 170 మామిడి చెట్లను నాటారు. ఈ సీజన్‌లో వాతావరణం అనుకూలించడంతో కాయ, పిందె విపరీతంగా వచ్చి మంచి కాపుతో ఉండేది. వాటిని విక్రయించుకుంటే నా అప్పులు తీరిపోతాయని రైతు మద్దిలేటి నాయక్ మురిసిపోయాడు. అయితే శుక్రవారం కురిసిన అకాల వర్షం, గాలుల వల్ల రైతు ఆశలన్నీ నేలపాలయ్యాయి. వర్షానికి, విపరీతమైన గాలికి 80కి పైగా చెట్లు కూకటివేళ్లతో నేలకొరిగి పడిపోవడం జరిగింది. మామిడి కాయల పంట నేలపాలైందని నాకు జీవనాధారమైన ఈ మామిడి తోట తప్ప నాకు ఏమిలేదని కూలీ పనిచేసుకుని ఈ మామిడితోటను చూసుకుని బ్రతికేవాడనని ఇప్పుడు తీవ్రంగా నష్టపోయాయని కావునా ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు ఆవేదనతో వాపోయాడు.



## గాలి వాన భీభత్సం - అరగంటలో అస్తవ్యస్తం

**కొత్తపల్లె, ఏప్రిల్ 18, ప్రభాతవార్తః**

కొత్తపల్లె మండలం బండినాయిని పాలెంలో శుక్రవారం గాలి వాన భీభత్సవం సృష్టించాయి. పాలెం చెరువు, గువ్వల కుంట్ల, జి వీరాపురం, బావాపురం, నందికుంట, దుద్యాల, కొక్కెరంచ, ఎదురుపాడు, గోకవరం గ్రామాల్లో వడగండ్లతో కూడిన మోస్తారు వర్షం కురిసింది. గువ్వలకుంట్ల ఎస్సీ కాలనీలో భక్తుడు ఇంటిపై ఉన్న రేకుల కప్పు ఈదురుగాలల దాటికి లేచిపడిపోయింది. దాంతో ఇంట్లో ఉన్న బియ్యం బస్తాలు తడిచిపోయాయి. నందికుంట గ్రామ శివారులో ఓ రైతు పొలంలో ఉన్న పొగాకు వర్షానికి తడిచింది. మండల కేంద్రం కొత్తపల్లిలో బీసీ కాలనీలో డ్రైనేజీ లేక వర్షపునీరు రోడ్డుపై మోకాళ్ళలోతు నిలువడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొక్కెరంచ, నాగంపల్లి గ్రామాల్లో విద్యుత్ స్థంబాలు విరిగాయి. దీంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ఎదురుపాడు గ్రామంలో కలాల్లో ఉన్న మొక్క జొన ్న, ఉల్లి, ధాన్యంపై పట్టాలు కప్పేసమయం ఇవ ్వ కుండా గాలి వాన భీభత ్సవం సృష్టించాయి. పలురేకుల షెడ్లు గాలి భీభత ్సవానికి రేకులు ఎగిరికిందపడ్డాయి. అలాగే





గ్రామంలో ఓ రైతుకు చెందిన పశువుల పాక, పశువులపై కూలింది. అప్రమత్తమయిన రైతు పశువులపై పడిన రేకులను తొల గించారు. అలాగే ఎదురు పాడు నుంచి జద్దువారిపల్లె వెళ్లె రహదారిలో ఈదురుగాలులకు ఓ భారీ వృక్షం రోడ్డుకు అడ్డంగా విరిగిపడి రవాణాకు అటంకం కలిగింది. దీంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు.



# దర్జాగా ప్రభుత్వ స్థలాలు.. కబ్జా..!

- ఫోర్జరీ సంతకాలతో పుట్టుగొడుగుల్లా పుట్టుకొస్తున్న పట్టాలు..
- ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నా పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- స్థలాల ఆక్రమణ హింసాత్మకంగా మారుతున్న వైనం

**గ్రామాల్లో అభివృద్ధి కోసం ప్రభుత్వ భవనాల నిర్మాణం కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. ఫోర్జరీ సంతకాలతో పట్టాలు సృష్టించి స్థలం మాది అంటూ కొంతమంది అక్రమార్కులు ప్రభుత్వ స్థలాలను దర్జాగా కబ్జా చేస్తున్నారు. సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు మాత్రం పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. వివరాల్లోకి వెళితే....**

**హాలహర్వి, ఏప్రిల్18, ప్రభాతవార్త;**

హాలహర్వి మండలంలోని గూళ్యం, విరుపాపురం, బాపురం, చింతకుంట గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. అక్రమార్కులు పదవీ విరమణ పొందిన తహసీల్దార్ లతో సంతకాలు చేయించుకుని స్థలం మాది అంటూ యథేచ్ఛగా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారు. గతంలో ప్రభుత్వ అధికారులు గ్రామాల్లో పాఠశాలల నిర్మాణం కోసం, ప్రభుత్వ భవనాల నిర్మాణం కోసం కేటాయించిన స్థలాలను కొంతమంది అక్రమా ర్కులు రాజకీయ నాయకుల అండదండలతో కబ్జా చస్తున్నారు. ఇంత దారుణమైన సంఘటనలు జరుగుతున్నా సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు మాత్రం పట్టించు కోవడంలేదని ప్రజలు విమర్శిస్తు న్నారు. బాపురం, గూళ్యం గ్రామాల్లో కొంతమంది పదవీ విరమణ పొందిన తహసీల్దార్‌ల సంతకాలను ఫోర్జరీ చేసి పట్టాలను సృష్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. గ్రామాల్లో స్థలాల వివాదం పోలీస్‌స్టేషన్ వరకు చేరుతున్నాయి. గ్రామాల్లో స్థలాల వివాదం హింసాత్మకంగా మారుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫోర్జరీ సంతకాలతో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### స్థలాలు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం

**– నజ్మాభాను, హాలహర్వి తహసీల్దార్**



మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం. మండలంలో ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తున్నారన్న విషయం తమ దృష్టికి వచ్చింది. బాపురం గ్రామంలో కొంతమంది పదవి విరమణ పొందిన తహసీల్దార్‌లతో సంతకాలు చేయించుకుని పట్టాలు సృష్టించుకు న్నారని తమదృష్టికి వచ్చింది. ఈ విషయంపై పూర్తిస్థాయి విచారణ చేసి ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం.

## అహోబిల లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

- గ్రీన్‌కో ప్రాజెక్టు నిర్మాణ పనులను ఆరునెలల్లో పూర్తిచేస్తాం
- కేంద్ర ఆహారపౌరసరఫరాలు, శుద్ధ ఇంధన శాఖామాత్యులు ప్రహ్లాద్‌జోషి



**నంద్యాల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త ప్రతినిధి**

అహోబిలలక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని కేంద్ర ఆహారపౌరసరఫరాలు, శుద్ధ ఇంధన శాఖామాత్యులు ప్రహ్లాద్‌జోషి అన్నారు. శుక్రవారం ప్రహ్లాద్‌జోషి అహోబిల లక్ష్మీనరసింహస్వామిని దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. జిల్లా కలెక్టరు రాజకుమారి, ఎస్‌పి అదిరాజ్‌రాణాసింగ్, గ్రీన్‌కో సంస్థ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయం వద్దకు చేరుకున్న మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో విశేషపూజలను చేయించారు. స్వామి వారి చిత్రపటాలను అందజేసి శేషవస్త్రాలతో సత్కరించారు. ఈ సందర ్భంగా కేంద్ర ఆహారపౌరసరఫరాలు, శుద్ధ ఇంధన శాఖామాత్యులు ప్రహ్లాద్‌జోషి మాట్లాడుతూ అహోబిల లక్ష్మీనరసిం హస్వామి తమ ఇంటి ఇలవేల్పు అని అహోబిలంలో స్వామి వారిని దర్శించుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అహోబిల ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు వద్ద గల సోలార్ ప్లాంటులో అత్యధిక విద్యుత్ ఉత్పాదనకు ముమ్మరంగా పనులు సాగుతున్నాయని మంత్రి తెలిపారు. ఓర్వకల్లు మండలం పిన్నాపురం గ్రీన్‌కో ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణం పనులను పూర్తిచేసి రానున్న ఆరునెలల్లో జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు. సోలార్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులో సాగుతున్న పనులను పరిశీలించామని, త్వరలోనే పనులు పూర్తవుతాయన్నారు. దేశాభివృద్ధి కోసం నిత్యం శ్రమించే ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో సోలర్‌ప్లాంట్‌లో 1700 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదనకు ముమ ్మరంగా పనులు సాగుతున్నాయని మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ జిల్లా ఎస్‌పి అధిరాజ్‌రాణాసింగ్ పర్యవేక్షణలో ఆళ్లగడ్డ డిఎస్‌పి ప్రమోద్ సిబ్బందితో గట్టి పోలీసుబందోబస్తు ఏరా ్పటుచేశారు.

# ఉపాధి పనులలో గోల్ మాల్ గోవిందం..!

- చేసేది తక్కువ మంది..మాస్టర్లలో అధికంగా నమోదు
- ఒకే పేరు పలుమార్లు రికార్డు
- పనికిరాని వారి పేర్ల నమోదు
- ఉపాధి సిబ్బంది చేతివాటం
- నేతలకు,అధికారులకు కాసులే కాసులు
- అధికారుల చర్యలు శూన్యం



**ప్యాపిలి ఏప్రిల్ 18ప్రభాత వార్త:**

పల్లె సీమలలో పనులు లేక బతుకు తెరువు కోసం కుటుంబాలతో సహా దూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు. గ్రామాల్లో వలసలు పెరగడంతో పల్లెలు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక ప్రజలు వెల్లుతున్నా వలసలను నివారించ దానికి ప్రవేశ పెట్టిన ఉపాధి హామీ పథకం రాజకీయ నాయకులు, అధికారులకు కాసులు కురిపించే కల్పతరువుగా మారింది. ప్రభుత్వాలు మారుతున్నప్పటికే ఉపాధి పనులలో అక్రమాల జోరు ఆగడం లేదు. ఉపాధి పనులలో జరుగుతున్న అక్రమాలపై సామాజిక తనిఖీ నిర్వహించి రికవరీ చేసింది పిసరంత..జరిగే దోపిడీ కొండంతగా ఉంది. ఉపాధి పనులలో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవా ల్సిన అధికారులకు మాత్రం కాసుల పండగే..ఉపాధి పనులకు వచ్చేది..మస్టరులో మాత్రం అధికంగా నమోదు చేసి దోపిడీ చేస్తున్నారు. ప్యాపిలి మండలంలో జరుగుతున్న ఉపాధి పనులలో అక్రమాల చిట్టాపై ప్రభాతవార్త కథనం. మండలంలోని గుడిపాడు, మునిమడుగు గ్రామాలలో ఉపాధి పనులలో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నట్లు సమాచారం. ఉపాధి పనులకు వచ్చిన కూలీల పేర్లను మార్చి మార్చి అనేక మస్టర్లలో నమోదు చేసి నిలువు దోపిడీకి పాల్పడుతున్నారు. గుడిపాడు గ్రామంలో.. పనులకొచ్చేది కొంతమంది అయితే రాని వారి పేర్లు మస్టర్స్ రికార్డులలో నమోదు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఉపాధి కూలీలను ఫోటోలు తీసి వారి వ్యాప్ పంపిస్తున్నారు. అధికారులు గమనించకుండ మస్టర్ పరిశీలించకుండ వారికి హాజరు వేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. మస్టర్లకు సంబంధించిన టిఏలు ఏమి చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మేటిల నుండి ప్రారంభమైన ఉపాధి హామీ పథకం పనుల అక్రమాలు ఉన్నతాధికారుల వరకు పాకి పచ్చ నోట్లు వారి జేబులోకి చేరు తున్నాయనే చమత్కారాలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో అధికార పార్టీ నాయకుల కనుసైగ లలో ఉపాధి పనులు జరగడం వల్ల వారికి అనుకూలమైన వారి పేర్లను కూలీలుగా నమోదు చేసి దర్జాగా కాజేస్తున్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిధుల స్వాహా పర్వాలపై విచారించి బాధ్యులైనా వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరారు...

## మిడుతూరులో భారీ గాలులకు కూలిన చెట్లు..



**మిడుతూరు ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**

మిడుతూరు మండలంలో శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా భారీ గాలులు వీచడంతో అక్కడక్కడ చెట్లు నేల కూలగా మరికొన్ని ప్రాంతాలలో కొమ్మలు విరిగిపడ్డాయి.. సాయంత్రం వరకు ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా మార్పు చోటుచేసుకుని విపరీతమైన భారీగా గాలులు వీచడం మొదలయ్యాయి. దీనితోపాటు చినుకులు కూడా కొన్ని ప్రాంతాలలో పడ్డాయి. ఇదే పరిస్థితి ఎంత సేపు కొనసాగుతుందోనని కొద్దిసేపు స్థానికులు ఆందోళన చెందారు. కానీ కొద్దిసేపటికే వాతావరణం చల్లబడి ప్రశాంతంగా మారడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అక్కడక్కడ చెట్లు కులాయి.

## పాములపాడు మండలంలో గాలి భీభత్సవం

– విరిగిన చెట్లు, నేలకొరిన స్థంబాలు

**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 18, ప్రభాతవార్తః**

పాములపాడు మండలలో శుక్రవారం మధ్యాహ్నం పెద్ద ఎత్తున గాలిరావడంలో పాములపాడు ప్రధాన రహదారిపై చెట్లు విరిగిప దడంతో ఆత్మకూరు నుండి కర్నూలు వెళ్లె రహదారిపై వాహనాలకు అంతరాయం కలిగింది. స్థానికులు విరగిన చెట్లను పక్కకు తొలగిం చారు. విద్యుత్ తీగలను లైన్‌మెన్లు తొలగించడంతో వాహనాలు యదావిధిగా వెళ్లాయి. విపరీతమైన గాలిరావడంతో జూటూరు, తుమ ్మలూరు, పాములపాడు తదితర గ్రామాల్లో విద్యుత్‌స్థంబాలు నేలకొరడంతో మధ్యాహ్నం నుండి గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఎలక్ట్రికల్ అధికారులు, లైన్‌మెన్‌లు విద్యుత్ సప్లయిని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు.



# ఎపియస్‌పి కానిస్టేబుల్ దారుణహత్య..!

**: వివాహేతర సంబందమే కారణమా..?**
**: పోలీసులో దర్యాప్తు తేలాల్సిందే?**

**నంద్యాల, ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాలో జిల్లా నివాసి ఎపియస్ కానిస్టేబుల్ ఫరూక్ దారుణహత్యకు గురియ్యాడు.హత్య చేసి ప్లాస్టిక్ కవరులో కట్టి గిద్దలూరు గాట్ వద్ద పడ వేసిన సంఘటన జిల్లాలో సంచలనము రేకెత్తి స్తుంది. పూర్తి వివరాలోకి వెల్లితే నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని పెద్ద కుందూరు గ్రామానికి చెందిన ఫరూక్ ఎపియస్‌పి బెటాలియన్‌లోని అక్టోపస్ పోలీసు డిపార్ట్మెంటులో మంగళగిరిలో పని చేస్తున్నాడు. అయితే ఇతనికి నంద్యాల మున్సు పాల్టి పరిదిలోని నందమూరి నగరులో ఒక వివాహేతర సంబందము ఉన్నట్లు సమాచారము. అయితే ఇతరు ప్రతివారము మంగళగిరి నుండి నంద్యాలకు వచ్చి పోతుండే వాడని తెలుస్తోంది. ఈ వివాహేతర సంబందము చాలా కాలం నుండి సాగుతున్నట్లు సమాచారము. ఈయన వివాహేతర సంబందనకు ఒక బ్రోకరు ఉన్నట్లు తెలుస్తోంది. ఈయన మంగళగిరి నుండి రాలేని సమయంలో అ బ్రోకరు ద్వారా అంటీకి అన్ని సదుపాయాలు సమకూర్చేవాడని కూడా సమాచారము.అయితే అంటీకి ఒక కూతురు కూడా ఉందని తెలుస్తోంది.అ కూతురు కానిస్టేబుల్ బ్రోకరు ప్రేమలో పడినట్లు తెలుస్తోంది. అయితే అంటీ కూతురుపై కూడా కానిస్టేబుల్ కన్ను పడినట్లు తెలుసో ్తంది. అయితే బ్రోకరు తన కూతురుతో వివాహము చేయదానికి అమె ఒప్పుకున్నట్లు కూడా సమాచారము. ఈ పరం పరంలో కానిస్టేబుల్ హత్యం జరిందని సమాచార ము. కానిస్టేబుల్ ఇటీవల సెలవుకు కందుకూరుకు వచ్చిన తిరిగి డ్యూటికి వెళ్లక పోవడము పోలీసులు అనుమానము వచ్చి అరా తీసినట్లు తెలుస్తోంది. చివరకు గిద్దలూరు గాట్ వద్ద ప్లాస్టిక్ కవరులో కానిస్టేబుల్ శవమై కనిపించాడు. దీనితో పోలీసులు అ కోణంలో దర్యాప్తు ప్రారంబించినట్లు సమాచా రము మొత్తం మీద కానిస్టేబుల్ హత్య మిస్టరీగా మారింది.మరి పోలీసులు ఏవిదముగా ఈ హత్యను చేదిస్తారో చూడాల్సి ఉంది. అసలు ఇది హత్య వివాహేతర సంబందముతోనే జరిగిందా లేక ఇతర కారణాలతో అనేది పోలీసులే తేల్చాల్సి ఉంది.



# ఈ-వ్యర్థాల పునర్వినియోగమే మానవాళికి రక్ష

– నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు

**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** సమాజంలో పర్యావరణానికి ఈ-వ్యర్థాలు తీవ్ర హానిచేస్తున్నాయని వాటిని పునర్వినియోగించడమే మానవాళికి మనుగడకు రక్ష అని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీపొట్టి శ్రీరాములు చిల్డ్రన్స్ పార్కులో పారిశుద్ధ్య విభాగం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రోజు రోజుకు వినియోగం పెరుగుతూ సమాజంలో ముంచెత్తుతున్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పూర్తిస్థాయిలో పునశుద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ-వ్యర్థాలను భూమిపై, నీటిలో పడేస్తుండడంతో పర్యావరణానికి, మానవాళికి హానికలుగుతుందని వీటిని దహనం చేయడం వల్ల కర్బన ఉద్గారాలు విడుదల ప్రకృతిపై జనజీవనంపై దుష్ప్రభావం చూపుతున్నాయని చెప్పారు. పాడయి టివిలు, ప్రింటెండ్ సర్క్యూట్‌బోర్డులు, మెమోరీ చిప్‌లను పారవేసినప్పుడు అందులోని భారీ లోహాలు వివిధ రసాయనాలను విడుదలచేస్తాయని అవి భూగర్భ జలాలను విషపూరితం చేస్తాయన్నారు. కలుషిత రసాయనాలను పీల్చేవారు కాలుష్య జలాలను తాగిన వారు క్యాన్సర్, మెదడు, నాడి వ్యవస్థ కాలేయం, మూత్రపిండాలు సంబంధిత వ్యాధుల భారీనపడుతున్నారన్నారు. ఇందులో భాగంగా శనివారం నగరంలో అన్నివార్డులో ఈ-వ్యర్థాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని నగర ప్రజల తమ గృహాల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను అందించాలని కోరారు. ఈ-వ్యర్థాల కేంద్రం కోసం స్థానిక శానిటేషన్, ఇన్‌స్పెక్టర్ లేదా స్థానిక సచివాలయ శానిటేషన్ సెక్రెటరీని సంప్రదించాలని కమిషనర్ కోరారు. ఈకార్యక్రమంలో కాలుష్యనివారణ మండలి ప్రాంతీయ ఈఈ పివి కిశోర్‌రెడ్డి, గ్రీన్ గ్లోబల్ రిసైక్లర్స్ ప్రతినిధులు పవన్, అలోక్, ప్రజారోగ్యాధికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డ్రోన్ ఆపరేటర్స్‌కు సన్మానం

**నందికొట్కూరు,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆత్మకూరు సబ్ డివిజన్ డ్రోన్ ఆపరేటర్లు అయిన శివకుమార్,మౌలాలి నందికొట్కూరు టౌన్ లో పాఠశాల, కళాశాలలో మరియు రద్దీ ప్రాంతాలలో డ్రోన్ వినియోగించి యూస్ టీజింగ్ వంటి నేరాల నియంత్రణకు చేపట్టారు. ఇందుకు గాను ఎన్ఎస్‌యుఐ విద్యా సంఘాలు, టౌన్ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో డ్రోన్ ఆపరేటర్లను సత్కరించారు,. జిల్లా వ్యాప్తంగా పోలీసు డ్రోన్ టెక్నాలజీకు గాను జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్‌రాణా, డిఎస్పీ రామాంజినాయక్‌కు విద్యా సంఘాలు ధన్యవాదాలు తెలిపారు.



# కొలనుభారతిలో ప్రత్యేక పూజలు

**కొత్తపల్లె, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** నల్లమల అడవుల్లో వెలసిన కొలనుభారతి క్షేత్రంలో పంచమి మూల నక్షత్రం సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి ఛారుగోషిని నది జలాలతో జలాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన నిర్వహించి లోక కళ్యాణం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని కాయకర్పూరం సమర్పించి సప్తశివాలయాలను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకుల సమక్షంలో 50 చిన్నారులకు వారి తల్లిదండ్రులు బీజా అక్షరాలతో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.



# ఘనంగా ముగిసిన చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

– పారువేటలో శ్రీ చెన్నకేశవస్వామి

**బేతంచెర్ల, ఏప్రిల్18, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు పారువేట కార్యక్రమంతో శుక్రవారం ఘనంగా ముగిశాయి. వివిధ వాహనాల పై స్వామి అమ్మవార్లకు గ్రామోత్సవం నిర్వహించిన అర్చకులు, ఆలయ నిర్వాహకులు చివరి రోజు పారువేట కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు వివిధ రూపాల్లో స్వామివారికి మొక్కులు చెల్లించుకుని పారువేట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వమించిన బండలాగుడు పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.50వేలు, రెండవ బహుమతిగా రూ.40వేలు, మూడవ బహుమతిగా రూ.30వేలు, నాల్గవ బహుమతిగా రూ.20వేలు, ఐదవ బహుమతిగా రూ.10వేలు రైతు సంఘం ప్రతినిధులు అందజేశారు. ఈ పోటీల్లో 18 జతల వృషభరాజములు విజయం కోసం హోరాహోరీగా తలపడ్డాయి. అలాగే కబడ్డీ పోటీలను ఎస్ఐ రమేష్‌బాబు ప్రారంభించారు. అనంతరం వివిధ జిల్లాలకు చెందిన జట్లు విజయం కోసం తలపడ్డాయి. విజేతలైన జట్లకు నిర్వాహకులు బహుమతులు అందజేయడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో ఈవోతోపాటు పట్టణ ప్రముఖులు, రైతు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



# యువతి అదృశ్యం

**బేతంచెర్ల, ఏప్రిల్18, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన చింతమాని నాగమేఘన అనే యువతి అదృశ్యమైందని తల్లి సుబ్బమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ కె.సి.తిరుపాల్ తెలిపారు. నాగమేఘన పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ నందు ఉద్యోగం చేస్తుండేదని ఈనెల 17వ తేది ఉదయం ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని బంధువులు, ఇరుగు పొరుగు వారి దగ్గర ఆచూకీ కోసం ఆరా తీసినా తెలియరాలేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

: రేవరేన్ ఐజక్‌బాబు ఆధ్వర్యంలో వాఖ్యబోధనలు

: ఇందిరానగర్, ఎస్పీజిపాలెం, గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేక ప్రార్థనాలు

**ఆత్మకూరు,ఏప్రిల్18,ప్రభాతవార్త:** గుడ్‌ఫ్రైడే పండుగ పర్వదినం సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం వివిధ చర్చిలలో భక్తిశ్రద్ధలతో పెద్దఎత్తున్న పిల్లలు, పెద్దలు, మహిళలు పండుగను పురష్కరించుకున్నారు. ముందుగా ఇందిరానగర్ సిఎస్ఐ చర్చిలో రేవరేన్ కలుబండి ఐజక్‌బాబు ఆధ్వర్యంలో వాఖ్య బోధన చేశారు. ఎస్పీజిపాలెంలోకి సిఎస్ఐ చర్చిలో రేవరేన్ త్యాగరాజు బాబు ఆధ్వర్యంలో ఏసుక్రీస్తూ 7వాఖ్యాల బోధనను వినిపించారు. 41రోజుల పాటు ఉపవాస ప్రార్థనాలు చేసి తిరిగి ఏసుక్రీస్తూ జన్మిచ్చే రోజుకు ప్రపంచ వ్యాప్తంగా ఈస్టర్ పండుగ వేడుకులను పెద్దఎత్తున్న నిర్వహించుకుంటారు. శిలువపై రక్త మడుగులో వేలాడుతూ ప్రాణాలు పోయి తిరిగి మూడోవ రోజు ఏసుక్రీస్తూ బ్రతికి వచ్చిన సందర్భంగా రంగులతో పండుగలు జరుపుకుంటారు. ముఖ్యంగా గుడ్‌ఫ్రైడే వేడుకల సందర్భంగా గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాలలో క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతవరణంలో గుడ్‌ఫ్రైడే వేడుకలను విజయవంతంగా చేపట్టారు.





# మెరుపు తాకిడికి రెండు వృషబాలు మృతి

**ఆస్పరి,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** మండల కేంద్రం ఆస్పరిలో ఉరుములు,మెరుపుల తాకిడికి రైతు మహబూబ్ బాషాకు చెందిన రెండు వృషబాలు మృతి చెందాయి. శుక్రవారం ఎప్పటిలాగే వాముదొడ్డిలో ఎద్దులను కట్టివేశారు. మూడు గంటల సమయంలో భారీగా ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పెద్ద శబ్దాలకు రెండు వృషబాలు అక్కడికక్కడే మృతి చెందాయి. దీనిని గమనించిన వారు ఎద్దుల యజమానికి సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న రైతు మహబూబ్‌బాష మృతి చెందిన వృషబాలను చూచి కన్నీరు మున్నీరుగా విలపించారు,. వృషబాల విలువ దాదాపు రూ.65 వేలు వరకు ఉంటుందని ఆయన తెలిపారు. రైతు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం ఇచ్చి ఆదుకోవాలని స్థానికులు తెలిపారు.



# భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

**బేతంచెర్ల, ఏప్రిల్18, ప్రభాతవార్త:** మండలంలోని క్రైస్తవులు ఆయా చర్చిల్లో గుడ్‌ఫ్రైడే వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఆర్‌సీఎం చర్చి ఫాదర్ కిరణ్‌బాబు ఆధ్వర్యంలో శిలువను ఊరేగించడం జరిగింది. ఈ సందర్భంగా శిలువ పై ఉన్న ఏడు వాఖ్యలను వివరించడం జరిగింది. అలాగే బెత్లాహం, హోసన్నా మరియు ఇతర చర్చిల్లో ఉదయం నుండే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. ఏసుప్రభు శిలువ వేయడం ద్వారా పాపక్షమాపణ జరిగిందని ఆయా చర్చిల్లోని ఫాదర్లు వివరించారు. ప్రభువు మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

# అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

అగ్నిప్రమాదాలపై ఫిల్లింగ్ సెంటర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆలూరు అగ్నిమాపక అధికారి ఖాద్రి సూచించారు. శుక్రవారం స్థానిక విరూపాక్షి పెట్రోలు బంకులో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సిబ్బందికి అగ్నిప్రమాదాలు సంభవిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. లీడింగ్ ఫైర్‌మెన్‌లు కిరణ్,ఆనంద్, అహమ్మద్‌బాష, డ్రైవర్ వెంకటేష్, పాల్గొన్నారు.



# గూడూరులో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ

– నిరసనకు కదిలొచ్చిన ముస్లింలు – ప్రదర్శనలతో మూసుకుపోయిన రహదారులు

**గూడూరు,ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వక్ఫ్ బిల్లును వెంటనే రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం గూడూరులో ముస్లింలు భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ పోరాటానికి మద్దుత్తుగా స్థానిక గూడూరు పట్టణ జెఎసి ముస్లింలతో పాటు స్థానిక వామపక్షాలు,దళిత సంఘాలు నిరసనలో పాల్గొన్నాయి. స్థానిక పాతబస్టాండు నుంచి ప్రధాన రహదారులల్లో ముస్లింలు భారీ ప్రదర్శనలు నిర్వహించడంతో ప్రధాన రహదారులన్నీ మూసుకుపోయ్యాయి. ఈ ర్యాలీల్లో ఆందోళన కారులు ఎన్‌డిఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ బిల్లుకు మద్దత్తు ఇచ్చిన కూటమి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అనంతరం ఈ నిరసన ర్యాలీని నుద్దేశించి గూడూరు నగర పంచాయితీ వైఎస్ చైర్మన్ పిఎన్ అస్లాం మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు సబ్ క వికాస్ సబ్ కా సాత్ అని పగల్బాలు పలికి గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం ఆ తరువాత అధికారంలోకి రాగానే ముస్లీం సంక్షేమాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తుందన్నారు. హక్కులపై పోరాడితే ముస్లీంపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఆంధోళన వ్యక్తం చేశారు. భారత దేశంలో మూడవ స్థానంలో వక్ఫ్ ఆస్తులను లాక్కోవడానికే వక్ఫ్ చట్టంను తీసుకొచ్చారని ఆరోపించారు. తక్షణమే ఈ బిల్లును వెంటనే రద్దు చేయకపోతే ఈ హక్కును సాధించుకునేందుకు ముమ్మడి పోరాటాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో ముస్లీంలను,దళితులను అన్ని రంగాలల్లో అణగదొక్కే ప్రయాత్నాలుకు పూనుకొంటుందని స్థానిక దళిత సంఘాల ప్రతినిధి శుభాకర్ ఆరోపించారు. బిజెపి ప్రభుత్వంకు ముస్లీంలపై ప్రేమానురాగాలుంటే తక్షణమే చట్టం చేసిన వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఖలీల్ భాష, కోఆప్సన్ సభ్యులు మదార్ ఖాద్రి మౌలాన, అబ్దుల్ ఖాద్రి,ఖాజీ ,ఖాజా హుస్సేన్,కండక్టర్ మిన్నాల్లా,టైలర్ షబ్బీర్, బందెనవాజ్,రహీం, షేక్షావలి,కోడుమూరు గౌండలాలు, ముస్తాఫా,గూడూరు జెఏసి ముస్లాం సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్దలతో గుడ్‌ఫ్రైడే

**కొత్తపల్లె, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం రోజు గుడ్‌ఫ్రైడేను క్రైస్తవులు భక్తి శ్రద్దలతో నిర్వహించుకున్నారు. కొత్తపల్లె, ఎం లింగాపురం, శివపురం, శింగరాజుపల్లె, ముసలిమడుగు, ఎర్రమఠం గ్రామాల్లో సిఎస్ఐ సంఘం పాస్టేట్ చైర్మన్ భరత్ దివాకర్ బాబు, గువ్వలకుంట్ల జి వీరాపురం, కొత్తపల్లి, గుమ్మడాపురం గ్రామాల్లోని ఆర్‌సిఎం చర్చిల్లో ఫాదర్ బెర్నాడ్ దుద్యాల, కొక్కెరంచ గ్రామాల్లో సిఎస్ఐ చర్చిల్లో ఆ సంఘం పాస్టేట్ చైర మ్‌న్ జీవన్ ఇమ్మానుయేలు, దుద్యాల ఎబిఎం చర్చిలో సంఘ గురువు రవికుమార్ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడుమాటలు, ఆయన మరణ వృత్తాంతమును వివరించారు. ప్రతిఒక్కరు ఏసు బోధనలను అనుసరిస్తే ప్రేమ, శాంతి, కరణ వంటి మంచి మార్గంలో నడుస్తారన్నారు. ఏసుక్రీస్తును అనుకరిస్తే పాపం వీడి నిత్యజీవంలోకి నడిపింపబడతారని తెలిపారు.



# భక్తిశ్రద్దలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఆలూరు మండలంలోని అన్ని గ్రామాల్లోని చర్చిలలో శుక్రవారం భక్తిశ్రద్దలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. మొలగవల్లి, కొట్టాల, ఆలూరు సిఎస్ఐ, హోసన్నా చర్చిలలో క్రీస్తు శిలువ సందేశాన్ని ఫాస్టర్లు వివరించారు. ఆర్‌సిఎం చర్చి ఫాదర్ జ్ఞానప్రకాష్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు తపస్సు మాల ధరించి శిలువ మోస్తూ ప్రదర్శన నిర్వహించారు. మానవులు చేసిన వివిధ రకాల పాపవిమోచనం కొరకు యేసుక్రీస్తు రక్తం చిందించి శిలువలో ప్రాణాలు విడిచి మూడవరోజు సజీవుడుగా తిరిగి లేచిన రోజును యావత్‌భారతదేశం ఈస్టర్ పండుగగా జరుపుకొంటారని ఫాస్టర్లు సందేశం అందించారు.



# పోలీసు సబ్‌డివిజన్‌లో.. వాహనాల తనీఖీలు..

: ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్

: శాంతి భద్రతాలకు విఘాతం కలిగిస్తే కఠినమైన చర్యలు

**ఆత్మకూరు,ఏప్రిల్18,ప్రభాతవార్త:** పోలీసు సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతాలకు విఘాతం, ఆసాంఘిక శక్తులకు కొమ్ముకాసే ఆకతాయిలు, రౌడిషీటర్లకు ఘాటగా ఆత్మకూరు పోలీసు సబ్ డివిజనల్ అధికారి ఆర్.రామాంజి నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం అర్ధరాత్రి ఆత్మకూరు పట్టణంలో వాహనాలను తనీఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ డిజిపి, నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు వాహనాల తనీఖీలను చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణపై వాహనదారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని వివరించారు. ముఖ్యంగా గంజాయి, నాటుసారా, బెల్టుషాప్‌లు, అక్రమంగా తరలి వెళ్తున్న రేషన్ మాఫియా ముఠాలను అరికట్టే విదంగా పోలీసుశాఖ ప్రత్యేక నిఘా ఉంచిందని గుర్తు చేశారు. ఆర్‌టిసి బస్టాండ్‌లో ప్రయాణికులకు రాత్రి వేళసమయంలో తమ విలువైన వస్తువులతో పాటు అన్నింటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. గంజాయి తరలిస్తే చట్టపరమైన కేసులు తీసుకుంటామని వివరించారు. పట్టణ ప్రజలు, గ్రామీణ ప్రాంత ప్రజలు సబ్ డివిజన్ పరిధిలో చిన్న చిన్న విషయాలకు ఘర్షణలు తలెత్తకుండా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రివేళ సమయంలో సమయపాలన పాటించకపోతే మద్యం బాబులకు, రౌడిషీటర్‌లకు ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ఘాట్‌గా మీడియా ద్వారా హెచ్చరికలు జారీ చేశారు.



# నేడు స్వచ్ఛంధ్ర-స్వర్ణాంధ్ర ర్యాలీ

**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈ శనివారం ఈ వ్యర్థాల దుష్ప్రభావాలు, పునర్వినియోగం, వాటి సేకరణకు కౌంటర్లను ఏర్పాటు చేస్తుంది.అందులో భాగంగా శనివారం ఉదయం 9 గంటలకు స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నూతన కౌన్సిల్ హాల్‌లో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, జాయింట్ కలెక్టర్ బి నవ్య, కమిషనర్ ఎస్ రవీంద్రబాబు, ఈ-చెక్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. అనంతరం అక్కడి నుండి అశోక్‌నగర్ పంప్‌హౌస్ వద్దనున్న త్రిబుల్ ఆర్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్తారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**గడివేముల, ఏప్రిల్18, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని ఏబీఎం చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక సంఘ కాపరి రెవరెండ్ టి.జాషువా మాట్లాడుతూ యేసుక్రీస్తు ఈ లోకంలో ఉన్న ప్రజలందరినీ రక్షించుటకు ఈ శుభ శుక్రవారం రోజున కలువరి సిలువలో తన ప్రాణం పెట్టాడని, ఆయన కార్చిన రక్తం వల్ల ప్రజలందరూ ఈ దినమున రక్షంచబడ్డారని తెలియజేశారు. ఆయన కరుణ, త్యాగం మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, సంఘస్థులు, క్రైస్తవ సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.





# మానవాళి రక్షణార్థమై క్రీస్తు శిలువలో బలియాగం

– మృతిచెందుతూ చివరగా క్రీస్తు పలికిన ఏడు మాటలు...

– రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు

**ఆదోనిలీగల్, ఏప్రిల్18, ప్రభాతవార్త;** ప్రపంచ మానవాళి రక్షణార్థమై క్రీసు ప్రభు శిలువలో బలియాగం మృతిచెందాడని ఆదోని కతోలిక మండిగిరి చర్చి విచారణ గురువు డీన్ రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు అన్నారు. గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని బాలయేసు చర్చిలో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. సెయింట్ జోసెఫ్ హైస్కూల్ గ్రౌండ్ నుంచి శిలువను మోస్తూ ప్రధాన రోడ్డు గుండా చర్చి ప్రాంగణం చేరుకున్నారు. ప్రపంచ మానవాళి పాపవిముక్తి, రక్షణ కోసం దైవ కుమారుడు క్రీస్తు చేయని నేరానికి మనకోసం శిక్షను అనుభవించాడన్నారు. క్రీస్తును శిలువలో క్రీస్తు మృతిచెందుతూ పలికిన ఏడు మాటలను గుర్తు చేశారు. మొదటి మాటగా తండ్రీ... మీరేమి చేయుచున్నారో వీరికే తెలీదు.. క్షమించుము, 2వ మాటగా నేడు నీవు నాతో కూడా పరలోకంలో ఉందువని, మూడో మాటగా అమ్మా... ఇదిగో నీ కుమారుడు, ఇదిగో నీ తల్లీ అని ఇతరులతో చెప్పాడు. నాలుగో మాటగా నా దేవా నా దేవా నన్నెలా చేయి విడిచితివని, తన తండ్రితో చెప్పాడు. 5వ మాటగా నేను దప్పి గొని యున్నాను. 6వ మాటగా అంతయూ సమాప్తమైనదన్నాడు. 7వ మాటగా తండ్రీ నా ఆత్మను నీ చేతికి అప్పగిస్తున్నాను. దైవ కుఉఆరుడు క్రీస్తు పడిన శ్రమలను గుర్తు చేసుకుంటూ విశ్వాసంతో ప్రతి క్రైస్తవుడు జీవించాల్సిన అవసరముందన్నారు.





# ఎస్సీ వర్గీకరణకు ఆర్డినెన్స్‌ను జారీ చేయడం హర్షణీయం

– ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీ



**ఆదోనిలీగల్, ఏప్రిల్18, ప్రభాతవార్త;** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందాకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను జారీ చేయడంతో ఆదోని పట్టణంలో శుక్రవారం విజయోత్సవ ర్యాలీని భీమాస్ కూడలిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు జగన్, గిడ్డయ్య, బాలన్నలు మాట్లాడారు. ప్రభుత్వం భావితరాల ఎస్సీ వర్గాలకు మేలు చేయనున్నదన్నారు. మాదిగల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని చెప్పారు. అనంతరం ఎంఈఎస్ నాయకులు ప్రేమ్‌కుమార్, రామన్న, ఎంఎస్ఐ నాయకులు రాజులు మాట్లాడారు. తప్పెట్లతో, బాణసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. సాంబగల్లు బాలన్న మాట్లాడుతూ ఎన్నో యేళ్ల మాదిగల కల నెరవేరిందన్నారు.

# నాటుసారాపై దాడులు



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**

కర్నూలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఓర్వకల్లు మండలం గుమితం తాండ గ్రామాల్లో నాటుసారాపై దాడులు నిర్వహించడం జరిగింది. అందులో గుమితం తాండలో సుమారు 400 లీటర్ల బెల్లం ఊట, 15 లీటర్ల నాటుసారాను ధ్వంసం చేయడం జరిగింది. తదుపరి విచారణలో బెల్లం ఊట మరియు నాటుసారా లోక్‌నాయక్‌దిగా తెలిసింది. వీరిని త్వరలో అరెస్టు చేయడం జరుగుతుందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ అధికారులు తెలిపారు.అనంతరం గుడుంబాయి తాండలో శివారు ప్రాంతంలో దాడులు చేయగా సుమారు 600 లీటర్ల నాటుసారా నాటుసారాకు ఉపయోగించే బెల్లం ఊట మరియు 15 లీటర్ల నాటుసారాను ధ్వంసం చేయడం జరిగింది. ఇది ఏవరిది అనేది త్వరలో గుర్తించడం జరుగుతుంది. ఈదాడుల్లో సిఐ చంద్రహాస్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కృష్ణ, ఎస్ఐ మధు, సిబ్బంది రామలింగయ్య, చంద్రపాల్, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ సభ నిర్వహించి వారికి అవగాహన కల్పించడం జరిగింది. కార్య క్రమంలో భాగంగా నాటుసారా పూర్తిగా నిర్మూలించాలన్న ఉద్దేశ్యంతో నాటుసారా రహిత గ్రామంగా చేకూరాలని వారికి సూచించారు.

# శ్రీ చౌడేశ్వరిదేవికి వైభవంగా పల్లకి మహోత్సవం



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్18, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారికి వైభవంగా పల్లకి మహోత్సవం నిర్వహించారు. ఈ మేరకు వేకువజామునే గర్భాలయంలో కొలువుదీరిన అమ్మవారి మూలవీరాట్‌కు ప్రదోషకాల ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం సాయంకాలం అమ్మవారి ఉత్సవమూర్తిని అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. తదనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి జి.కామేశ్వరమ్మ, ఆలయ అర్చకులు, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



**హొలహర్వి, ఏప్రిల్18, ప్రభాతవార్త;** మండలంలోని బాపురం, హొలహర్వి, చింతకుంట తదితర గ్రామాల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. క్రైస్తవులు యేసుక్రీస్తును స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దైవ సేవకుడు పాల్‌రాజు మాట్లాడుతూ ఈ పవిత్ర రోజున యేసుక్రీసు త్యాగాన్ని మనం గుర్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. యేసుక్రీస్తులోని దయ, కరుణ, క్షమాపణ వంటి సద్గుణాలు మనకు స్ఫూర్తిదాయక నిలుస్తాయని తెలిపారు. యేసుక్రీస్తు శరీరంలో మేకులు దించిన సమయంలో కూడా యేసుక్రీస్తు శాంతిని ప్రబోధించారన్నారు. ప్రతి ఒక్కరూ యేసుక్రీస్తు మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

# కరివేన గ్రామంలో ఈనెల 21న రాష్ట్రస్థాయి ఎద్దులబండ్ల పోటీలు

**: ఆత్మకూరు డిఎస్పీని ఆహ్వానించిన కమిటి సభ్యులు**
**: ఈస్టర్ పండుగ సందర్భంగా వృషభరాజుల బండలాగు పందెం**
**: గెలుపోందిన విజేతలకు 7మంది దాతల 1.70లక్షల బహుమతులు**



**ఆత్మకూరు,ఏప్రిల్18,ప్రభాతవార్త:** ఈస్టర్ పండుగను పురస్కరించుకోని ఈనెల 21వతేదిన రాష్ట్ర స్థాయి ఎద్దులబండ్ల పోటీలను నిర్వహిస్తున్నట్లు కరివేన గ్రామ సిఎస్ఐ చర్చి సంఘ పెద్దలు, యూత్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్, అర్బన్ సిఐ రాములను మర్యాద పూర్వకంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిపాల్ హైస్కూలు సమీపంలో ఎద్దుల బండ్ల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. న్యూ కేటగిరి వృషభరాజముల బండలాగుడు పందెంలలో మొదటి బహుమతి రూ.50వేలు దాత బరిగెల విజయ్‌కుమార్, రెండోవ బహుమతి రూ.40వేలు దాత బరిగెల జయన్న, మూడోవ బహుమతి రూ.30వేలు తమడపల్లె ప్రకాశం, నాల్గోవ బహుమతి రూ.20వేలు దాత బరిగెల రమేష్, ఐదోవ బహుమతి రూ.15వేలు దాత మెట్ట అర్జున్, ఆరోవ బహుమతి రూ.10వేలు దాత పుస్తెల జయన్న, ఏడోవ బహుమతి రూ.5వేలు దాత తమడపల్లె కిరణ్ అందజేయనున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలో మొత్తం రూ.1.70లక్షలు బహుమతులకే కేటాయించడం హర్షనీయమన్నారు. నిబందనలు రథసారథులు 7గురు మాత్రమే ఉండాలి, నాలుగు చెర్నాకోలాలు, వృషభముల తోకలు పట్టరాదు, కామతో కొట్టరాదు, ఎవరి సామాగ్రి వారే తెచ్చుకోవాలి, ఎటువంటి ఆవాంతర సంఘటన జరిగిన అధిక సమయం ఇవ్వబడదు, పోటీలో పాల్గొనే ఒక్కొక్క జతకు 20నిమిషాల సమయం ఇవ్వబడుతుందన్నారు. ఎంట్రీ ఫీజు రూ.600లు చెల్లించి 21.04.2025 సోమవారం ఉదయం 8గంటలలోపు రశీదు తీసుకోవాలన్నారు. ఉదయం 9గంటలకు పోటీలు ప్రారంభం అవుతాయని సంఘపెద్దలు తెలియజేశారు. ఎద్దుల బండ్ల పోటీలపై అసక్తి కలగిన ఎద్దుల యాజమానులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోని బహుమతులు దక్కించుకోవాలని కరివే సిఎస్ఐ సంఘ పెద్దలు, యూత్ తెలిపారు. 6281655869, 9100858335, 9703623537, 6305106057, 6301715773 నెంబరులను సంప్రదించి పోటీలకు పాల్గోనే వారు ఎంట్రీఫీజు చెల్లించాలని తెలియజేశారు.

## ఏసుక్రీస్తు సిలువలో మరణం మానవాళికి విమోచన

**– సిలువలో పలికిన ఏడు మాటల ప్రాముఖ్యతపై పాస్టర్ల సందేశం**
**– మండలం అంతా గుడ్ ఫ్రైడే సందర ్భంగా చర్చిలలో ప్రార్థనలు**

**పాములపాడు (రూరల్) ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** దైవమే మానవ రూపంలో ఏసుక్రీస్తుగా జన్మించి భూమి మీద వున్న ప్రతి వ్యక్తి నశింపక పరలోకరాజ్యం చేరేందుకు ఏసుక్రీస్తు 33 సంవత ్సరాలు జీవించి ప్రతి వ్యక్తిని ప్రేమించే విధంగా క్షమాపణగుణం కలిగి ఉండాలని ప్రత్యక్షంగా జీవించి మానవాళి పాపముల విముక్తికోసం సిలువలో మరణం పొంది తన రక్తాన్ని చిందించి లోకానికి అంతటికి రక్షణ మార్గాన్ని కల్పించారని క్రైస్తవులు నమ్ముతారు...శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో, మండల కేంద్రంలో క్రైస్తవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సిలువలో పలికిన ఏడు మాటల ప్రాముఖ్యతపై పాస్టర్లు బోధించారు. ఏసుక్రీస్తు మానవుల పాపవిమోచన కొరకు తన రకా్తన్ని చిందించి సిలువలో మరణం పొందారని ప్రతివ్యక్తి నశింపక రక్షణ పొందేందుకే ఏసుక్రీస్తు మరణించినట్లు బోధించారు. ప్రతివ్యక్తి ఎదుటివారిని ప్రేమించాలి, క్షమాపణ గుణం కలిగి ఉండాలని పాస్టర్లు బోధించారు. గత నెల రోజుల నుండి ఉపవాస ప్రార్థనలు చేసిన క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే చివరిరోజున ఏసు పలికిన ఏడు మాటలు, ఏసుక్రీస్తు మరణాన్ని స్మరించుకున్నారు.

## వేసవి కాలం దృష్ట్యా పశువుల కొరకు నీటితొట్లు



**తుగ్గలి,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** వేసి కాలం తీవ్రంగా ఉండడంతో రాష్ట్రంలో పశువుల సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగ గోకులం షెడ్లు, తొట్టీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని గిరిగేట్ల సర్పంచ్ బైరాపు విజయలక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు బైరాపు మధుబాబుచౌదరి తెలిపారు. శుక్రవారం గిరిగేట్ల పంచాయితీలో జరుగుతున్న పశవుల తొట్టిలు, గోకులం షెడ్ల నిర్మాణపు పనులు అలాగే గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అనతంరం సచివాలయంలో వారు మాట్లడుతు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పల్లెపండుగ కార్యక్రమం ద్వారా గ్రామాలలో సిసి రోడ్లు, ఇంటింటికి కొళాయిలు, తొట్టీలు, షెడ్లు నిర్మించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గం శాసనసభ్యులు కేఈ శ్యాంకుమార్ అభివృద్ది పనులపై ప్రత్యేక శ్రద్ద చూపుతున్నారని వారు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి యూత్ మండల అధ్యక్షుడు సత్యప్రకాష్, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్‌చౌదరి, నయకులు బలరాముడు,మల్లికార్జున, మదిస్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు




**తుగ్గలి,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** క్రైస్తవులు అత్యంత పర్వదినంగా చేసుకునే పండుగలలో గుడ్‌ఫ్రైడే ఒకటి. గుడ్‌ఫ్రైడే సంధర్భంగా తుగ్గలి,రాతన లోని ప్రార్థన మందిరంలో పాస్టర్లు సువర్ణరావు,సుధాకర్ గుడ్‌ఫ్రైడే యొక్క విశిష్టతను వివరించారు. ప్రభువైన ఏసుక్రీస్తు మానవాళీ పాపాల కోసం శరీర దారిగ భూలోకనికి వచ్చి మానవుడు చేసిన పాపా దోషముల కొరకై కలువరి శిలువలో తన రక్తాన్ని చింధించడం వల్ల సర్వమానవాళికి వవిమోచన కలిగిందని వారు తెలిపారు. ఆయన సిలువ మరణంలో క్షమాపణ రక్షణ ప్రేమ, అవేదన శ్రమ, విజయం, సంతృప్తి ఉన్నాయని ఉపదేశించారు. వాటికి అనుగుణంగా ప్రతి ఒక్కరు తమ జీవితాలను సరిదిద్దుకుంటూ ఏసుప్రభు భోధించిన ఆజ్ఞల ప్రకారం సద్గుణాలతో జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, సంఘస్తులు పాల్గొన్నారు.

## వేదవతి పూర్తి అయ్యేంత వరకు పోరాటాలకు సిద్ధం కావాలి




**ఆలూరు,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** ఆలూరు ప్రాంతం జీవనాడి అయిన వేదవతి ప్రాజెక్టు పూర్తి అయ్యేంత వరకు పోరాటలకు సిద్దం కావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.ఎస్.రాధాకృష్ణ పిలుపు నిచ్చారు. శుక్రవారం స్తానిక జ్యోతిబసు భవనం నందు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశ ం ప్రాంతీయ కార్యదర్శి పి.హానుమంతు అధ్యక్షతన జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు సిపిఎం పార్టీ వేదవతి ప్రాజెక్టు సాధన కోసం దశల వారిగా అనేక ఆంధోళన కార్యక్రమాలు చేశామని పాలకుల నిర్లక్ష్యం వలన ఆలూరు ప్రాంతానికి సాగునీరు త్రాగునీరు కరువయ్యాయని,వెనుకబడిన ప్రాంతాల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఎన్నికలలో ఉచిత వాగ్దానం చేయడం తప్ప ఆలూరు ప్రాంతానికి శాశ్వత కరువు నివారణ కోసం ఈ ఏడాది బడ్జెట్‌లో నిధులు కేటాయించక పోవడం దీనికి నిదర్శనమని, గతంలో వైసిపి ప్రభుత్వం వేదవతి ప్రాజెక్టును ప్రారంభించి నిర్లక్ష్యంగా వదిలివేశారని, వైసిపి, టిడిపి పార్టీలకు మన ప్రాంత ప్రజల ఓట్లు తప్ప ప్రజలకు సాగునీరు తాగునీరు అంధించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన తెలిపారు. రాబోయే కాలంలో వేదవతి ప్రాజెక్టుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించి పనులు పూర్తిచేసి ఆలూరు ప్రాంత ప్రజానికానికి సాగునీరు, తాగునీరు అంధించక పోతే భవిషత్తులో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టి ఆంధోళనకు సిద్దం కావాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు కేపి నారాయణస్వామి, కృష్ణ, షాకీర్, మైన రత్నమ్మ,రాధమ్మ, విజయలక్ష్మి, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే మాదిగలకు న్యాయం



**ఆస్పరి,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకై ఉద్యమం 30 సంవత్సరాలు సుధీర్ఘ పోరాటం ఫలితంగా రావడానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చేసిన కృషి అమోఘమని ఎమ్మార్పీఎస్ నాయకులు కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో చిన్న సంజన్న ఆధ్వర్యంలో వర్గీకరణకు ఆమోద ముద్రపడడంతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అలాగే కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కరుణాకర్,పరమేష్,మల్లికార్జున, రంగస్వామి, ఉరుకుంద, శ్రీరాములు,మల్లేష్, రంగన్న ,శ్రీనువాసులు, దస్తగిరి, తిప్పయ్య పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ ఐడి కార్డులు తీసుకోవాలి

**మున్సిపల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** నగరంలో వయో వృద్దులు ఐడి కార్డులు తీసుకోవాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ కోరారు. 60 సంవత్సరాలు పైబడిన పురుషులు, 50 ఏళ్లపైబడిన మహిళలు సీనియర్ సిటిజన్స్‌గా పరిగణించబడతారని వారు తమ సచివాలయాల్లో ఐడికార్డుల కోసం ధరఖాస్తుచేసుకోవాలన్నారు. అధార్‌కార్డు, పాస్‌పోర్ట్‌సైజు ఫోటో, రూ.40లు చెల్లిస్తే ఐడికార్డు మంజూరు అవుతుందని దీని ద్వారా రవాణా సమయంలో వివిధ సందర్భాలలో క్యూలైన్లు ఇతరత్రా సమయాల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని వయో వృద్దులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఏడు మాటల ధ్యానం.. క్రైస్తవులకు జీవనయానం..

**– భక్తి శ్రద్ధలతో ఘనంగా గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు..**




**కోసిగి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** మానవాళి పాపాల కోసం సిలువపై యేసుక్రీస్తు శ్రమలు పొందుతూ ఆకాశానికి, భూమికి మధ్యలో వ్రేలాడుతూ పలికిన ఏడు మాటల ధ్యానమే ప్రతి క్రైస్తవుడికి జీవన యానంగా మారిందని, క్రైస్తవుల ఫాదర్‌లు, ఆయా చర్చీలు, ప్రార్థనమందిరం పాస్టర్‌లు అన్నారు. శుక్రవారం క్రైస్తవులకు అత్యంత ముఖ్య పండుగైన గుడ్‌ఫ్రైడేను భక్తి శ్రద్ధలతో ఘనంగా ప్రార్థనలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోసిగిలోని పెంతకోస్తు, ఆర్‌సియం, క్రీస్తుసంఘం, సియస్ఐ, ప్రార్థన మందిరాలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు జరిపి, ఏడు మాటలను ద్యానించారు. ఈ సందర్భంగా క్రైస్తవుల గురువులు ప్రసంగిస్తూ లోక పాపాలను మోసికొను పోవు దేవుని గొర్రెపిల్లగా ఆ దేవదేవుడు ఈ లోకానికి వచ్చాడని, అందరి కోసం ఆ యేసుక్రీస్తు సిలువపై మరణించాడంతో మానవాళికి పాప ప్రక్షాళన జరిగిందన్నారు. అనంతరం యేసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను ప్రత్యేకంగా నిర్ణయించిన ఏడుగురు భక్తి శ్రద్ధలతో ధ్యానించారు. చివరిగా 40 రోజులు ఉపవాస దీక్షలు చేసిన వారికి మజ్జిగను, నిమ్మకాయ రసంతో పాటు చల్లని లస్సీలను అందించారు. అలాగే దుర్గనగర్ పెంతకోస్తు చర్చిలో భోజన వసతులు కల్పించారు..

## వాసవీ జూనియర్ కళాశాలకు బస్సు ఏర్పాటు



**చాగలమర్రి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త** శ్రీవాసవీ విద్యాసమాజం అనుబంధ సంస్థలు వాసవీజూనియర్ కళాశాల, వాసవీ డిగ్రీకళాశాలల విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటుచేసినట్లు కళాశాల కరస్పాండెంట్లు రమణ, గుప్తారఘురాంలు తెలిపారు. ఈ మేరకు వారు శుక్రవారం బస్సును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పల్లెల విద్యార్థులు జూనియర్ కళాశాల, డిగ్రీకళాశాలకు వచ్చేందుకు అనుకూలంగా బస్సును ఏర్పాటుచేశామన్నారు. బస్సు సౌకర్యం ఉండటం వల్ల విద్యార్థులు కళాశాలలో చేరేందుకు వీలు అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యాసంస్థల కమిటీసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రుద్రవరంలో విద్యుత్ సరఫరాకు ఐదుగంటలు అంతరాయం

**– మండల విద్యుత్ అధికారి సునీల్‌కుమార్**



**రుద్రవరం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** రుద్రవరం మండలంలో మూడవశనివారమైన ఈనెల 19న ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని మండల విద్యుత్ అధికారి సునీల్‌కుమార్ శు క్రవారం తెలిపారు. మండలపరిధిలోని అన్నిసబ్‌స్టేషన్ల వినియోగదారులు, సబ్‌స్టేషన్ ఆపరేటర్లు ఈ అంశాన్ని గుర్తించాలన్నారు. 132కెవి/33కెవి రుద్రవరం సబ్‌స్టేషన్లలో నిర్వహణ కొరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. త్రీఫేస్ విద్యుత్ సరఫరా సమయాన్ని మార్చామన్నారు. వినియోగదారులు ఈ అంశాన్ని గుర్తించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని సునీల్‌కుమార్ కోరుతున్నారు.

## కాళికాదేవిని దర్శించుకున్న మారుతినాయుడు



**ఆదోని అర్బన్,ఏప్రిల్ 18,ప్రభాతవార్త** మండల పరిధిలోని నాగనాథనహళ్లి గ్రామంలో టిడిపి నాయకుల ఆహ్వానం మేరకు టిడిపి యువ నాయకుడు మారుతినాయుడు,తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరిలు శ్రీ కాళికాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ కాళికాదేవి అమ్మవారి నూతన గోపురం మరియు కలశ పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు,నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ పూజల్లో జయరాం,వినయ్,గ్రామ టిడిపి సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి,నరసప్ప,రామాంజి, విశ్వనాథ్‌గౌడ్, గ్రామప్రజలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల కమిటటీ సభ్యునిగా వల్లంకొండు సాయిసుదర్శన్‌రావు



**చాగలమర్రి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన చాగలమర్రిలోని భారతీయవిద్యామందిరం ప్రాథమికోన్నత పాఠశాల కమిటీ కార్యవర్గ సభ్యునిగా ప్రముఖ టీవీ సీరియల్ నటుడు వల్లంకొండు సాయిసుదర్శనరావు ఏకగ్రీవగా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా శు క్రవారం సాయి మాట్లాడుతూ పురాతన పాఠశాల భారతీయ విద్యామందిరం కార్యవర్గ సభ్యుడిగా ఎంపికచేసినందుకు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాల విద్యాభివృద్ధికి తన వంతు సహాయసహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రదాన ఆచార్యులు, ఆచార్యబృందం, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అభయాంజజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ



**చాగలమర్రి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త** మండలంలోని శెట్టివీడు గ్రామంలో అహోబిలానికి వెళ్లే రస్తా సమీపంలో కొలువైన ఆలయంలో శుక్రవారం అభయాంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విశ్రాంత ఎస్ఐ నరసయ్య, గ్రామపెద్దలు, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు లక్ష్మీనరసింహప్రసాద్‌లు శాస్త్రోక్తంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా గణపతిపూజ, అభయాంజనేయస్వామి విగ్రహ జలాధివాస ప్రాణ ప్రతిష్ఠ,అగ్నిహోమం, అభయాంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ సందర్భంగా కోలాటం, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిష్ఠ సందర్భంగా నంద్యాల జిల్లా బిసిసెల్‌స్పోక్ పర్సన్ సల్లానాగరాజుయాదవ్, టిఎన్‌టియుసి కార్యదర్శి గుత్తినరసింహులు, వైకాపా నాయకులు రాముడు, యాదవ్‌రెడ్డి, సురేంద్ర, శంకరాచారితో పాటు అధికసంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేకపూజలు జరిపారు. హాజరైన భక్తులందరికి అన్నప్రసాద వితరణ చేశారు.

## ఘనంగా పోలేమర్మ, పుట్టాలమ్మ, పెద్దమ్మ, నాగలింగేశ్వరస్వామి విగ్రహప్రతిష్ఠలు



**రుద్రవరం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** మండలంలోని యల్లావత్తుల గ్రామంలో శుక్రవారం పోలేరమ్మ, పుట్టాలమ్మ, లక్ష్మీనరసింహ, చెన్నకేశవ, నాగలింగేశ్వరస్వామిల విగ్రహప్రతిష్ఠ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం యంత్ర, విగ్రహా, కలశ ప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ, బలిహరణం, కక్ష, జ్వాల పూర్ణాహుతి, కలశమార ్జన, తీర్థప్రసాదవితరణ, మహదా ఆశీర్వాదం కార్యక్రమాలను వేదపండితులు, మంత్రోచ్ఛారణల మధ్య విగ్రహప్రతిష్ఠ వేడుకలు నిర్వహించారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటం, చెక్కభజన, ట్రాక్టర్ రివర్స్ పందెం నిర్వహించారు. ఉత్సవానికి హాజరైన భక్తులకు భోజనవసతి కల్పించారు.

## బిజెపి పార్టీలో అవినీతికి ఆస్కారం లేదు.

**: మహేష్ నాయక్ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు**

**ఆదోని ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** ఈరోజు భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా మహేష్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశాన్ని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. మండగిరి గ్రామపంచాయతీ మాజీ స్కూల్ చైర్మన్ ఉలియప్ప ఆదోనిలో భారతీయ జనతా పార్టీలోకి సంపాదించుకోవడానికి వచ్చారు అది సాధ్యపడకపోవడంతో పార్టీ మారి ఎమ్మెల్యే గారిపై దృశ్యప్రచారం చేయడం జరిగింది భారతీయ జనతా పార్టీలో అవినీతి అక్రమాలు చేసే వారికి ప్రాధాన్యత ఇవ్వరు కావున వారు పార్టీ మారడం జరిగింది.. మండగిరి గ్రామపంచాయతీలో అనేక అభివృద్ధి పనులు చేసాం చేస్తున్నాం రాబోయే రోజుల్లో అభివృద్ధి పనులను కొనసాగిస్తాం.... ఈ పత్రిక సమావేశంలో మండగిరి గ్రామపంచాయతీ భారతీయ జనతా పార్టీ నాయకులు నాగేష్ , జయలక్ష్మి , జీకే ఆంజనేయులు,కురువ ప్రదీప్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలి.



**ఆదోని రూరల్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త.** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు సుమారు పది వారాలకు పైగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్లు పెట్టి ఫారం పండ్స్ పనులు చేపట్టాలని తీవ్ర ఒత్తిడి చేస్తుందని ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏప్రిల్ 21వ తేదీన ఆదోని ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న, మండల కార్యదర్శి డి రామాంజనేయులు పిలుపునిచ్చారు. గత వారం రోజులుగా మండలంలోని కుప్పగల్లు, పాండవగల్లు, ఆరెకల్లు, ఇస్వి సంతే కుడ్లూరు కడితోట తదితర గ్రామాలలో ఉపాధి పని ప్రదేశంలోకి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగిందని. ఈ ఎండాకాలంలో పనిచేస్తున్న కూలీలకు కనీసం టెంట్ సౌకర్యం గాని, మెడికల్ కిట్టు ఇలాంటి సౌకర్యాలు కూడా కల్పించడం లేదని, అందువల్ల ఉపాధి హామీ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రతి గ్రామంలో స్వేచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టాలి

**: ఎంపీడీవో విజయ లలిత**



**హోళగుంద ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టాలని ఎంపీడీవో విజయలలిత అన్నారు ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా మొదటగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుద్ధ పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు అనంతరం ఈ వేస్ట్ ఎలక్ట్రానిక్ పనిచేయని వస్తువులను బహిరంగ ప్రదేశాల్లో కానీ బయట ప్రదేశాల్లో కానీ పడేయకుండా ఈ క్రాప్ మిత్ర ద్వారా వచ్చే డ్రమ్ములలో వేయాలని సూచించారు ఎలక్ట్రానిక్ వస్తువులు ద్వారా రసాయనం బయటకు వచ్చి మన ఆరోగ్యానికి తీవ్ర ఇబ్బంది కలిగించే విధంగా ఉంటాయని తద్వారా గ్రామ ప్రజలు ప్రభుత్వ కార్యాలయం అధికారులు అప్రమత్తంగా ఉండి ఈ వేస్ట్ ను బహిరంగ ప్రదేశాల్లో పాడేయొద్దని సూచించారు గ్రామం నుంచి ప్రజలు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ కార్యాలయాలు ఎస్ ఎస్ జి డిపార్ట్మెంట్ విద్యార్థులు హెల్త్ డిపార్ట్మెంట్ అంగన్వాడీ డిపార్ట్మెంట్ ఆమె వెలుగు డిపార్ట్మెంట్లో ప్రతి ఒక్కరు ర్యాలీ చేపట్టి గ్రామ ప్రజలకు అవగాహన కలిగించేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చలివాది రంగమ్మ ఉప సర్పంచ్ వార్ మెంబర్లు పంచాయతీ కార్యదర్శి ప్రతి ఒక్కరు వచ్చి ఈ ర్యాలీని విజయవంతం చేయాల్సిందిగా కోరుకోరారు

## చెర్లకొత్తూరులో చెరువుమట్టి త్రవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు



**వెల్దుర్తి,ఏప్రిల్18,ప్రభాతవార్త :** మండలంలోని చెర్లకొత్తూరు గ్రామసమీపంలోని విట్టలరాయి మొరుసుకట్ట చెరువులో కొందరు అక్రమంగా చేస్తున్న మట్టి త్రవ్వకాలను శుక్రవారం గ్రామస్తులు అడ్డుకున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులో జెసిబితో చేపట్టిన తవ్వకాలను గ్రామస్తులు అడ్డుకొని మట్టిని తరలిసు ్తన్న వాహనాలను ఆపివేశారు. చాలా సారవంతమైన ఈ మట్టిని అక్రమంగా తరలిస్తే తాము తీవ్రంగా నష్టపోతామని రైతులు వాపోయారు.ఈ సందర్భంగా తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు చెర్లకొత్తూరు పుల్లయ్య మాట్లాడుతూ రైతుల పొలాలకు ఉపయోగపడే ఈ చెరువు మట్టిని త్రవ్వి అక్రమంగా తరలించడంపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.ఈ విషయాన్ని పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు దృష్టికి తీసుకువెళ్తామన్నారు.దీంత సమాచారం అందుకున్న వెల్దుర్తి పోలీసులు జెసిబిని,ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## వెల్దుర్తి మండలంలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

**– ప్రతి ఒక్కరు సత్యమార్గాన్ని అలవర్చుకోవాలి..**



**వెల్దుర్తి,ఏప్రిల్18,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్దలతో క్రైస్తవసోదరులు జరుపుకున్నారు. మండలంలోని వెల్దుర్తి,సూదేపల్లి,గోవర్ధనగిరి, రత్నాపల్లి, ఎస్.బోయినపల్లి, రామళ్లకోట, కలుగోట్ల, క్రిష్ణాపురంతో పాటు తదితర గ్రామాల్లోని చర్చిలలో ఫాస్టర్ల బోధనలు, ప్రార్థనలతో ఈ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్ర ంలో భాగంగా మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి ఏబిఎం చర్చిలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు,సోదరీమణులు భకి ్తశ్రద్దలతో జరుపుకున్నారు.క్రైస్తవులు క్రీస్తు మరణాన్ని స్మరించుకుంటూ 40 రోజులుగా ఉపవాసదీక్షలు చేసిన చాలామంది ఈ రోజు ఈ దీక్షలను ముగించారు.ఈ సందర్భంగా ఉదయం నుంచి చర్చి ఫాస్టర్ శామ్యూల్ ఆధ్వర్యంలో ఫాటలతో ప్రార్థనలు ప్రారంభించారు.ఫాస్టర్ మాట్లాడుతూ మానవాళి కోసం ఏసుప్రభు చేసిన కృషిని,త్యాగాలను క్రైస్తవసోదరులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు,సంగతులు,స్త్రీల సమాజం తదితరులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు బాటలో నడుస్తూ... క్రీస్తు బోధనలు ఆచరిద్దాం

**–ఆర్‌సిఎం చర్చి ఫాదర్ రెవరెండ్ ప్రకాష్**



**చాగలమర్రి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** యేసుక్రీస్తు శిలువమార్గంలో నడుస్తూ, ఆయన బోధించిన బోధనలు ఆచరిస్తూ శిలువ త్యాగాన్ని స్మరించుకుద్దామని ఆర్‌సిఎం చర్చి ఫాదర్ 22ప్రకాష్, కెపితండా చర్చి ఫాస్టర్ విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లోని చర్చిలలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పరమపవిత్రంగా ఆచరించే శుభ శుక్రవారం రోజున 40రోజుల ఉపవాసప్రార్థనల అనంతరం యేసుక్రీస్తు శిలువ మార్గంలో పలికిన ఏడు మాటలను, యేసు క్రీస్తు అనుభవించిన శిలువ శ్రమలను ప్రజలను బోధించారు. దైవకుమారుడు యేసుక్రీస్తు కల్వరి గిరిపై తనను హింసించుచున్న వారిని గూర్చి మీరేమి చేయుచున్నారు, వీరికి తెలియదు కనుక వీరిని క్షమించండి అంటూ ప్రార్థన చేశారన్నారు. మేసుక్రీస్తు శిలువకు ఇరువైపుల బందిపోటు దొంగల శిలువ వేయబడగా వారిలో ఒకరు పశ్చాతాపపడి యేసుప్రభువును క్షమించమని కోరి రాజ్యంలో నన్ను జ్ఞాపకం చేసుకోమని ప్రార్థించగా నేడే పరదైసులో నాతో కూడ ఉంటావని తెలిపిన మాటలను ఫాస్టర్లు వివరించారు. తల్లి బాధ్యత చూసుకోమని తన శిష్యుడు యోహానుకు అప్పగించడం, తన శిష్యుని యోహోనును కుమారునిగా స్వీకరించి ఆచరించాలని క్రీసు ్త పలికిన మాటలను గుర్తు చేశారు. ప్రాణం విడిచే సమయంలో దప్పిక అని అడిగినప్పుడు సైన్యాధిపతులు చేదు చీరకను అందించిన విధానాన్ని నాదేవా నన్ను ఎందుకు చేయి విడిచితివి పరలోకపు చిత్తం సమాప్తమైనదని తలవంచి ప్రాణమర్పించిన విధానం బైబిలు గ్రంథంలోని విషయాలను సంఘ విశ్వాసులకు తెలియజేశారు. యూదుల ఆచారాలలో ధనిక పేద, యజమాని బానిస వంటి అసమానతలు ఉండకూడదని క్రీస్తు తెలిపిన హితబోధను క్రైస్తవులతో చర్చిలలో బోధించారు. అణగారిన వారిని అక్కున చేర్చుకుని గొప్ప సంఘ సంస్కర్తగా మారు ్ప తీసుకొచ్చారన్నారు.యేసుక్రీస్తు బోధనలకు అనేకులు ఆకర్షితులై మంచిమార్గంలో నడుస్తున్నారని వారు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలతో పేదరికం నిర్మూలన

## : గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్ట్ తో భారతదేశ మరింత అభివృద్ధి: కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి




**కర్నూలు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయట పడుతున్నారని కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ, రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు.. శుక్రవారం గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ సైట్ ను పరిశీలించిన అనంతరం మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం అన్నారు..ప్రస్తుతం మనము అభివృద్ధి చెందడంలో ప్రపంచంలో 5వ స్థానంలో ఉన్నామని త్వరలోనే 3వ స్థానానికి చేరు కుంటాము అన్నారు.. గత 10 సంవత్సరాల నుండి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి పరిపాలనలో దేశం అగ్రగామిగా దూసుకొని పోతుందన్నారు.. దేశంలో 10 సంవత్సరాల క్రిందట 18 వేల 700 గ్రామాలకు కరెంటు తీగలు అనేవి ఉన్నాయని తెలియకుండా ఉన్నవారికి మన ప్రభుత్వంలో కరెంటు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు.. ప్రస్తుతం ప్రతి ఇంటిలో కరెంటుతో పని చేసే వస్తువులు ఉన్నాయన్నారు.. పిఎం సూర్యగర్ పథకం ద్వారా పేదలు తక్కువ ఛార్జ్ లకే విద్యుత్ వినియోగించుకుంటున్నార న్నారు.. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని ఇది కేంద్ర ప్రభుత్వ పని చేసే విధానమని తెలిపారు... ఈ ప్రాజెక్టు వల్ల తను చాలా గర్వంగా మరియు సంతోషంగా ఉన్నాను అన్నారు.. ఎందుకంటే ఇది ఒక ప్రత్యేకమైన ప్రాజెక్టు అని ఒకసారి వాడిన నీటితో విద్యుత్ ఉత్పత్తి చేయడం అదే నీటిని మళ్లీమళ్లీ వినియోగించుకుని విద్యుత్తు ని ఉత్పత్తి చేయడం అనేది చాలా మంచి విధానం అన్నారు. ఈ విధమైన ఆలోచనలు మరియు యూనిక్ ప్రాజెక్టు వల్ల దేశం మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఇటువంటి ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వము ఆహ్వానిస్తుందని మరియు వీటికి ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.. ఈ ప్రాజెక్టు 60 సంవత్సరాలు పైగా పనిచేసే సామర్థ్యం కలదని ఈ ప్రాజెక్టు అతి త్వరలో పూర్తి సామర్థ్యంతో పనిచేస్తుంద న్నారు.. కేవలం సోలార్ విద్యుత్ పైనే ఆధారపడి ఉండకూడదని ప్రత్యామ్నాయంగా గాలి విద్యుత్తు, నీటి విద్యుత్తు ను వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్‌లో 4,000 మెగా వాట్స్ సౌర, 1,000 మెగా వాట్స్ పవన మరియు 1,680 మెగా వాట్స్ పంప్ చేయబడిన జలవిద్యుత్ ఉత్పత్తి ఉన్నాయని తెలిపారు.. గ్రీన్ కో కంపెనీ హైడ్రోజన్ పవర్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టులపై పనిచేస్తున్నారని దేశంలోని 20 రాష్ట్రాలలో వీరు వీటిని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు..ఈ విధంగా దేశాభివృద్ధికి కృషి చేస్తున్న గ్రీన్ కో మేనేజింగ్ డైరెక్టర్ చలమల శెట్టి అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు అభినందలు తెలియజేశారు... విలేకరుల సమావేశంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, చిక్బల్లాపూర్ ఎంపీ జి.సుధాకర్ రెడ్డి, గ్రీన్ కో మేనేజింగ్ డైరెక్టర్ చలమల శెట్టి అనిల్ కుమార్, కర్నూల్ ఆర్డీఓ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వకల్లు గ్రీన్ కో ప్రాజెక్టును పరిశీలించిన కేంద్ర మంత్రి



**కర్నూలు విద్య, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** ఓర్వకల్లు మండలం గని సమీపంలో వున్న సోలార్ పార్క్ గ్రీన్ కోఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు విండ్ పవర్ ప్రాజెక్టులను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి హెలికాప్టర్ ద్వారా పరిశీలించిన అనంతరం అప్పర్ ఇన్ టేక్ పాయింట్ రిజర్వాయర్ నుండి నీటిని పైపుల ద్వారా టర్బైన్‌ల వరకు సరఫరా చేసే విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్,ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, గౌరు వెంకటరెడ్డితోపాటు గ్రీన్‌కో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ మాట్లాడుతూ గ్రీన్‌కో ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్టు యొక్క వేగవంతమైన పురోగతిని ప్రశంసించారు. ప్రపంచంలోనే మొట్టమొదటి అతిపెద్ద ప్రాజెక్టు గ్రీన్‌కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు మనదేశంలోఉండడం గర్వకారణమన్నారు. ప్రధాని నరేంద్రమోడీ దార్శనిక నాయకత్వంలో భారతదేశం యొక్క గ్రీన్ ఎనర్జీ సామర్థ్యానికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ అన్నారు. ఈమార్గదర్శక ప్రయత్నాన్ని సాధ్యంచేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని అభినందించారు. కార ్యక్రమంలో గ్రీన్‌కో సంస్థ ఎండి చలమలశెట్టి అనిల్‌కుమార్, కరూ ్నలు బిజెపి జిల్లా ఇంచార్జీ అంకాల రెడ్డి, జిల్లా అధ్యక్షులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - ఎమ్మెల్యే బుడ్డా



**వెలుగోడు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** రైతుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని శ్రీశైలం నియోజకవర్గ ఎమె ్మల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రెగడగుడూరు గ్రామంలో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో పండించిన జొన్నలకు సరైన మద్దతు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గ్రహించి జిల్లాకుచెందిన మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్థన్‌రెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా శాసన సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెంనాయుడును కలిసి రైతులు పండించిన పంటకు మద్దతు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని మద్దతు ధరను ప్రకటించాలని కోరడం జరిగిందన్నారు. స్పందించిన ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి క్వింటాకు రూ.3371ల మద ్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలని ఆదేశించారన్నారు. అందులో భాగంగా నేడు జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. రైతుల ఇక్కట్లను గుర్తించి తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి అచ్చం నాయుడుకు రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్, టిడిపి నాయకులు వంగాల క్రిష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ అంబాల రామసుబ్బారెడ్డి, మాజీ ఆత్మకూరు మార్కెట్‌యార్డు చైర్మన్ దేశం నారాయణ రెడ్డి, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాలివాన బీభత్సం...

### - నేలకు ఒరిగిన వరి పైరు.. - ఆందోళనలో అన్నదాతలు..

**హాలహర్వి, ఏప్రిల్18, ప్రభాతవార్త;** అకాల వర్షాలతో రైతులకు తీవ్ర నష్టం కలిగింది. ఉరుములు, మెరుపులతో వర్షాలు కురవడంతో కాస్తోకూస్తో ఉన్న పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. హాలహర్వి మండలంలో శుక్రవారం మధ్యాహ్నం భారీగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్ ్షం కురిసింది. భారీగా ఈదురుగాలులలతో వర్ ్షం కురవడంతో బాపురం, గూళ్యం, జె.హొసల్లి, చింతకుంట గ్రామాల్లో ఎల్ఎల్‌సీ కాలువ కింద సాగుచేసిన వరి పైరు దాదాపు 200 ఎకరాల్లో నేలకు ఒరిగింది. అకాల వర్షాలకు వరి పైరు నేలకొరగడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. చేతికి వచ్చిన పంట అకాల వర్షాలకు దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వరిపైరు నేలకొరగడంతో దిగుబడి మొత్తం నేలపాలయ్యిందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# ఉక్కపోతకు కాసింత బ్రేక్ ఇచ్చిన వాన



**చాగలమర్రి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

మండలంలో ఉక్కపోతతో అల్లాడుతున్న జనాలకు వర్షం కురవడంతో ఉక్కపోతకు కాశింత బ్రేక్ ఇచ్చింది. శుక్రవారం సాయంత్రం విపరీతమైన గాలులతో ఉరుములతో మోస్తరు వర్షం కురియడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. పలు గ్రామాల్లో అకాలవర్షం కురియడంతో మొక్కజొన్న కుప్పలు, వేరుశనగ కుప్పలు తడిశాయి. గాలులతో అక్కడక్కడ చెట్లు విరిగి రోడ్లకు అడ్డంగా పడ్డాయి. వర్షం పడి ఒక్కసారిగా వాతావరణం చల్లగా మారడంతో ఉక్కబోతతో ఇబ్బంది పడ్డ ప్రజలు ఆనందంతో చల్లటిగాలిని ఆస్వాదించారు.

# గుడ్‌ఫ్రైడే ప్రార్ధనలలో పాల్గొన్న ఎం.పి.శబరి



**నందికొట్కూరు, ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** పట్టణంలోని మారుతినగర్ నందు హోలీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో జరిగిన గుడ్‌ఫ్రైడే ప్రార్థనలలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్. బైరెడ్డి శబరి పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సంధర్భంగా ఎంపి. మాట్లాడుతు మానవాళి రక్షణ కోసం ఏసుక్రీస్తు ప్రభువుకు సిలువ వేయబడిన దినముగా శుభ శుక్రవారముగా క్రైస్తవులు ఈ పండుగను జరుపుకుంటారని ఏసుప్రభువు చూపిన దయ, ప్రేమ, కరుణలను అందరు పాటించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాస్టర్ డాక్టర్ జయకంత్, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్ లూలు, చర్చి సంఘస్తులు కె.వి.రమణ, ఏసన్న, ఏలీష, రాజశేఖర్, దావీద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యులను చేయండి

### - టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా



**నంద్యాల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త ప్రతినిధి** ఈనెల 19న మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యులను చేయాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మండల స్పెషల్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడి ఓలను ఆదేశించారు. శుక్రవారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమ పటిష్ట అమలుపై సంబంధిత మండల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యులను చేయడంతో పాటు మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌సిలు, ఎంఎల్‌ఏలు ఇతర ప్రజాప్రతినిధులు అందరినీ ఆహ్వానించి పాల్గొనేలా చూడాలని ఎంపిడిఓలు, తహశీల్దార్లను ఆదేశించారు. రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ప్రధాన కార్యదర్శులు సైతం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార ్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. ఈ మేరకు జిల్లాలో అందరినీ భాగస్వామ్యులను చేసి స్వచ్ఛ అమలుపై ఆర్‌డిఓలు, డిఎల్‌డిఓలు, డిఎల్‌పిఓలు, ఈఓఆర్‌డిలు, మున్సిపల్ కమీషనర్లు, సిడిపిఓలు, మండల వైద్యాధికారులు, ఆయాశాఖల జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పారిశుద్ధ్య కార్యక్రమాల్లో ముమ్మరంగా పాల్గొనేలా చూడాలని కలెక్టరు ఆదేశించారు. ఈ మాసంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్ అంశంతో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందన్నారు. ఈమేరకు అన్ని కార్యాలయాల్లో పాడైపోయిన కీబోర్డు, మౌస్, మానిటర్స్, సిపియు, యుపిఎస్, సైబిలైజర్, ఇతర కంప్యూటర్ పరికరాల జాబితాను తయారుచేసి ఆర్‌ఆర్‌ఆర్(రెడ్యూస్, రీసైకిల్, రీయూస్) సెంటర్లకు తరలించి సంబంధిత జాబితాపై రసీదు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. పనికిరాని పరికరాలకు సంబంధిత ఏజెన్సీ వారు వెలకట్టి నగదు మొత్తాన్ని అందజేస్తారన్నారు. స్పెషల్ అధికారులందరు సంబంధిత మండలాల్లో చురుకుగా పాల్గొని స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అందరినీ భాగస్వామ్యులను చేసే బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణప్రాంతాల్లో ఉంటుందని, వాటి పునరి ్వనియోగంపై ప్రజల్లో అవగాహనకు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. జిల్లా అంతటా పరిశుభ్రత కార్యక్రామలను పటిష్టంగా నిర్వహించాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు.

# గణేష్ మండప నిర్వాహకులు మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలి

### - బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్18, ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగ సమీపిస్తున్న వేళ ఆయా మండపాల నిర్వాహకులతో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. గణేష్ మండప నిర్వాహకులు మట్టి విగ్రహాలను తప్పనిసరిగా ప్రోత్సహించి వాటినే వారి వారి మండపాల్లో నెలకొల్పాలని బీసీ ఇందిరారెడ్డి పిలుపునిచ్చారు. అదే విధంగా నా బనగానపల్లె నా ఆరోగ ్యం కార్యక్రమంలో భాగంగా బనగానపల్లెను క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దేందుకు బీసీ ఇందిరారెడ్డి అలుపెరగని పోరాటం చేశారని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య గుర్తు చేశారు. పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయం నందు బనగానపల్లె మండల వినాయక కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది వినాయక చవితి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోని అలాగే గణేష్ విగ్రహాలు మట్టితో తయారుచేసినవి మాత్రమే ప్రతిఒక్కరు వారి వారి మండపాల్లో నెలకొల్పి ప్లాస్టిక్ రహిత బనగానపల్లెగా చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం టంగుటూరి శీనయ్య మరియు గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డిలు మాట్లాడుతూ త్వరలో వినాయక చవితి పండుగ సమీపిస్తున్న సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులతో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా పర్యావరణ పరిరక్షణ కోసం బీసీ ఇందిరారెడ్డి అభ్యర్థన మేరకు బనగానపల్లె పట్టణంలో మట్టి విగ్రహాలను మాత్రమే ప్రతి మండపం నందు ఏర్పాటు చేయాలని అందరు నిర్ణయించడం జరిగిందన్నారు. పీవోపీతో తయారుచేసే వి గ్రహాలను నిషేధించడం జరిగిందని మట్టి విగ్రహాలకు సహకరిస్తున్నవారందరికి బీసీ ఇందిరారెడ్డి మరియు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగరాజు, టీచర్ ప్రతాప్, నీలి పుల్లన్న, శంతనుడు, జి.వి.కృష్ణ, మిరియాల ప్రసాద్, జి.సూర్యనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా మద్యం పట్టివేత..

### - 3840 టెట్రా అక్రమ మద్యం స్వాధీనం.. అదుపులో ఇన్నోవా జీపు..
### - నలుగురు అరెస్ట్: ఇద్దరు పరారీ..

**కోసిగి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** కంబలదినె ్నలో కాపు కాసి..మాలపల్లిలో మాటు వేసి అక్రమ మద్యంపై నిఘా పెట్టి ఎట్టికేలకు భారీగా రవాణా అవుతున్న అక్రమ కర్ణాటక మద్యంను ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీసులు పట ్టుకున్నారు..శుక్రవారం ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు జరిపిన దాడుల్లో సుమారు40 బాక్సులు ఒరిజనల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ కర్ణాటక బాటిళ్లు అనగా 3840 టెట్రా పాకెట్లతో పాటు ఒక ఇన్నోవ జీప్‌ను స్వాధీనం చేసుకున్నట్లుఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి తెలిపారు..కోసిగి ప్రొహిబిషన్, ఎక్సైజ్ పరిధిలోని మాలపలి ్ల నుంచి కంబలదిన్నెకు వెళ్లే మార్గంలో ఒక ఇన్నోవ జీప్ వెళ్తోంది...కాగా అప్పటికే కాపు కాసిన ఎక్సైజ్ పోలీసులు అనుమానంగా ఆ జీప్ వెంటపడి ఎట్టికేలకు కంబలదిన్నె సమీపంలోని మారెమ్మ గుడి వద్ద పట ్టుకున్నారు..ఈ అక్రమ మద్యంను ఆరుగురు వ్యక్తులు సరఫరా చేస్తున్నట్లు తెలిసింది.. దీంతో ఈ ఇన్నోవ జీప్‌లో అక్రమ మద్యంతో ఉన్న రచ్చుమర్రి గ్రామానికి చెందినగుడుగుడు గోవిందు, మజ్జిగ బొజ్జప్ప, కంబలదిన్నె గ్రామానికి చెందిన బోయ బాలులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు..కాగా ఈ కేసుకు సంబందించిమరో ఇద్దరు రచ్చుమర్రి గ్రామానికి చెందిన ఆదోని శివశంకర్, కంబలదినె ్నకు చెందిన బోయ ఉసేని అనే ఇద్దరు పరారీ అయినట్లు సిఐ తెలిపారు..వీరందరినిఅరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించి పరారీలో ఉన్న ఇద్దరు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు, ఇన్నోవా జీప్‌ను స్టేషన్‌కు తరలించినట్లుసిఐ భార్గవరెడ్డి వివరించారు..వీటి విలువ సుమారు రూ.5,53,600 వరకు ఉంటుందని వివరించారు.. ఈ దాడుల్లో కర్నూలు ఈఎస్‌టీఎఫ్ ఇన్స్‌పెక్టర్ రాజేంద్రప్రసాద్, కోసిగి ఎక్సైజ్ సబ్ ఇన్స్‌పెక్టర్ నాగేంద్ర, సిబ్బంది, కిశోర్, భరత్, రవికుమార్, మునిరంగడు, కర్నూలు సిబ్బంది సాయిబాబా, మధు, లాలూ, కుమార్, స్వామిరెడ్డి, తదితరలు పాల్గొనా ్నరు..




# నంద్యాల జిల్లాలో గాలి వాన భీవత్సం..!

**: బిలకలగూడురులో పిడుగు**
**: గడ్డివాములు దగ్దం**
**: గంట పాటు కుండ పోత వర్షం**



**నంద్యాల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లా మందు వేసవిలో గాలి వాన బీవత్సవము సృష్టించగా బిలకలగూడులో పిడుగు పాటు గడ్డి వాములు దగ్గము కాగా ఎర్రబంగారము రైతులు పంటను కాపాడుకోవడానికి నానా తంటాలు పడ్డారు. శుక్రవారము సాయంత్రము నంద్యాల జిల్లా వ్యాప్తంగా గాలి వాన భీవత్సముసృష్టించింది. ఈ బీవత్సముము దెబ్బకు జిల్లాలో బిలకలగూడులో పిడుగు పడింది. దీనితో అక్కడున్న గడ్డి వాములు బారీగా దగ్ధము అయ్యాయి అయితే ఎర్రబంగారము(మిర్చి)ని కల్లాలో అరబెట్టుకుని ఉన్న రైతులు ఉలక్కి పడ్డారు. వరుణ దేవుడు వారిపై కరుణించాడు ఎందుకంటే అదే పిడుగు పాటు పొరపాటును మిర్చి కుప్పలపై పడి ఉంటే రైతులుసంవత్సరము పొడువున చేసిన కష్టము ఒక్క సారిగా బూడిద పాలు అయ్యేది.అలాగే అళ్లగడ్డ మండంలోని దిగువ అహోబిలంలో గాలి వాన తీవ్ర భీవత్సము సృష్టించడము భక్తులు నానా అవస్థలు పడ్డారు.అదే గాలి వాన బీభత్సవము మద్యహ్నేము పడి ఉంటే కేంద్రముమంత్రి దర్శనము కూడా ఇబ్బందిగా ఉండేది. జిల్లా వ్యాప్తంగా కోవెలకుంట్ల, అళ్లగడ్డం, అహోబిలం, మహానంది, అత్మకూరు తదితర ప్రాంతాలో గంట పాటు గాలి వాన బీవత్సము సృష్టింంచడము మిర్చి రైతుల పరుగులు పెట్టారు. చేతి వచ్చిన పంట వర్షము పాలు కాకుండా వారు నానా తంటాలు పడి కుప్పలను పట్టలు కప్పుకుని కాపాడు కున్నారు. పొలంలో నుండి తెచ్చి కల్లంలో అరబెట్టి దాదాపు రోజులు గడస్తున్నంది.తీరా చూస్తే గిట్టుబాటు దర లేదు. దీనితో రైతులు ఏమి చేయ్యాలో దిక్కుతోచని స్థితిలో ఉన్న సమయంలో 10 రోజులకు ఒక సారి గాలి వాన భీవత్సము సృష్టిస్తుంటముతో రైతులు అందోళన చెందు తున్నారు. ఏదో ఒక దరకు పంటను విక్రయించక పోతే ఈ బీవత్సవాలకు ఉన్నదానిని పోగొట్టుకోవాల్సి వస్తుందని రైతులు అంటున్నారు.





# బనగానపల్లె మండలంలో భారీ ఈదురు గాలులతో కురిసిన వర్షం

### - నేలకొరిగిన భారీ వృక్షాలు - ట్రాఫిక్‌కు అంతరాయం



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్18, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని బనగానపల్లె-పసుపల రహదారిలో శుక్రవారం సాయంకాలం భారీ ఈదురు గాలులతో వర్షం కురిసింది. దీంతో చిన్నరాజుపాలెం నుండి పెద్దరాజుపాలెం వరకు ఆర్అండ్‌బీ రహదారి పక్కనే ఉన్నా భారీ వృక్షాలు నేలకొరిగాయి. దీంతో సుమారు గంటసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. వర్షాల కారణంగా ఆరుబయట పొలాల్లో విక్రయాలకు సిద్ధంగా ఉంచిన మొక్కజొన్న ధాన్యం దెబ్బతినిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా వర్షం వెలిసిన వెంటనే సమీప గ్రామస్తులు రహదారికి అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు నరికి దారికి సుగమం చేయడంతో రాకపోకలకు ఇబ్బంది తొలగింది.

# దొర్విచెంచులక్ష్మీనరసింహస్వామిని దర్శించిన ఎంపి బైరెడ్డి శబరి



**రుద్రవరం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన రుద్రవరం సమీపంలో అటవీతీరప్రాంతంలో వెలసిన శ్రీదొర్విచెంచులక్ష్మీనరసింహస్వామిని నంద్యాల ఎంపి డా.బైరెడ్డిశబరి శుక్రవారం దర్శించుకున్నారు. ఆమెకు అర్చకులు, ఆలయనిర్వాహకులు, గ్రామపెద్దలు, గ్రామప్రజలు, భక్తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రజలు, భక్తులతో ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మీ గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తెస్తే ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ, తాను ఇరువురం కలిసి చర్చించి సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. గ్రామీణ వైద్యకేంద్రాల్లో విధులు నిర్వహించే వైద్యసిబ్బంది సమస్యలపై వినతిపత్రం అందించగా పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆమె వెంట ప్రజలు, గ్రామస్తులు, ఆలయనిర్వాహకులు ఉన్నారు. ఎంపి రాక సందర్భంగ ఎస్ఐ వరప్రసాద్, సిబ్బందితో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

### : ఉమ్మడి కర్నూలు జిల్లాలో క్రైస్తవ సోదరుల ప్రార్థనలు
### : కర్నూలు నగరంలో క్యాథలిక్ చర్చి ప్రత్యేక కార్యక్రమాలు
### బిషప్ గోరంట్ల జ్వానేష్ వాక్య ప్రబోధం

**కర్నూలు, ఏప్రిల్ 18, ప్రభాత వార్త. :**

ఉమ్మడి కర్నూలు జిల్లాలో క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో శుభశుక్రవారం ప్రార్థనలు నిర్వహించారు. ప్రతి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఏసుక్రీస్తు ప్రభువు సిలువపై శ్రమలు పొంది ప్రాణము విడిచిన పర్వదినంగా భావిస్తూ క్రైస్తవ మత పెద్దలు వాక్యాన్ని బోధించారు. మధ్యాహ్నం 11 గంటల నుండి మూడు గంటల వరకు జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. కర్నూలు ప్రేమగిరిలో గుడ్ ఫ్రైడే ను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కర్నూలు కో కతిడ్రల్ కదిడ్రల్ నన్నూరు విచారణ జొహరాపురం విచారణ ఉప్పలదడియ విచారణ నుండి క్రైస్తవులు అందరూ సిలువను మోసుకొని ప్రేమగిరి విచారణ చేరుకొని భక్తిశ్రద్ధలతో పరిశుద్ధ సిలువ మార్గం ప్రార్థనలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు బిషప్ అయినటువంటి గోరంట్ల జ్వానేష్ మరియు గురువులు సిస్టర్లు దైవభక్తులు అందరు పాల్గొన్నారు. అంధకారమైన లోకాన్ని వెలుగులోనికి తీసుకొని వచ్చేందుకు ఏసుక్రీస్తు తన ప్రాణాలను త్యాగం చేసి మూడు రోజుల తర్వాత తిరిగి లోకంలోనికి వస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మేత్రాసన కాపరి గోరంట్ల జానేష్ ప్రేమగిరి విచారణ గురువు రాజశేఖర్ సీనాయి డివైన్ ధ్యానాశ్రమం డైరెక్టర్ అజిస్ సుపీరియర్ ఫాదర్ పౌల్ మరియు అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ జోబీన్ ఉపదేశులు సంఘ పెద్దలు అందరు పాల్గొని అందరి సమక్షంలో బిషప్ యేసు క్రీస్తు యొక్క శ్రమల పాటులను ఉత్థానము గురించి బోధించారు. సిలువ ఆశీర్వాదంతో ముగించారు

